ప్రజాశక్తి

మంగళవారం 2 ఏప్రిల్ 2024

8 పేజీలు



విశాఖపట్నం



అనకాపల్లి

పెరుగుతున్న ఎండలు

- రాగల రెండు రోజులూ వడగాల్పుల ప్రభావం
- ఇప్పటికే జనం విలవిల
- శీతల పానీయాలకు డిమాండ్
- ఈ ఏడాది పెరగనున్న సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

నగరంలో ఎండలు క్రమంగా పెరుగుతున్నాయి. సోమవారం విశాఖలో భానుడు దంచికొట్టాడు. మధ్యాహ్నం 1 గంట నుంచి 3.30 గంటల వరకూ దాదాపు రోడ్లన్నీ నిర్మానుష్యంగానే కనిపించాయి. ఉష్ణోగ్రతల్లో వస్తోన్న మార్పులతో వేడి గాలుల తీవ్రత కూడా క్రమేపీ పెరుగుతోంది. సాధారణ ఉష్ణోగ్రతలు 32 డిగ్రీలు ఉండాల్సి ఉండగా పలుచోట్ల నగరంలో 34 డిగ్రీల వరకూ ఆది, సోమవారాల్లో నమోదయ్యాయి. వాతావరణ శాఖ అధికారుల అంచనాల ప్రకారం ఈ ఏడాది ఎండలు మండనున్నాయి. జూన్ వరకూ ఈ ఎండల తీవ్రత ఉంటుందని సోమవారం అమరావతి వాతావరణ కేంద్రం వెల్లడించింది. అలాగే వేడి గాల్పులూ ఈ సంవత్సరం అధికమే. సముద్రాలు క్రమంగా వేడెక్కుతున్న సంగతి తెలిసిందే. దీంతో సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు ఈ ఏడాది పెరిగి ప్రజలకు కొన్ని రోజుల పాటు తీవ్ర అసౌకర్యం ఏర్పడే అవకాశాలు ఉన్నట్లు వాతావరణ కేంద్రం వెల్లడించింది. సోమవారం విశాఖలో వేడి గాల్పులు వీచాయి. వేడి, తేమతో ప్రజలు అసౌకర్యానికి గురయ్యారు. గరిష్ట ఉష్ణోగ్రతలు రాగల రెండు రోజుల్లో ఉమ్మడి విశాఖ జిల్లా అంతటా కనీసంగా 2 డిగ్రీల వరకూ పెరిగే అవకాశం ఉంది. ఈ ఏడాది సాధారణ ఉష్ణోగ్రతలు అతి తక్కువ రోజులే ఉంటాయని మిగతా 2లో..



ఎండలోనే రాకపోకలు సాగిస్తున్న మహిళలు



ఎండ నుంచి ఉపశమనం పొందేందుకు శీతల పానీయం తాగుతున్న విద్యార్థులు



సుబ్బారావు వర్ధంతి సభలో మాట్లాడుతున్న లోకనాథం, వేదికపై జగ్గునాయుడు, ఉమామహేశ్వరరావు, వెంకటరెడ్డి తదితరులు

ఎర్ర జెండాతోనే అభివృద్ధి

సుబ్బారావు ప్రథమ వర్ధంతి సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు లోకనాథం

ఎర్రజెండాతోనే ప్రజలకు అభివృద్ధి, మేలు జరుగుతుందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం అన్నారు. సోమవారం గాజువాక సిఐటియు కార్యాలయం వద్ద నిర్వహించిన జి.సుబ్బారావు ప్రథమ వర్ధంతి సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి కార్మికుడూ ఎర్రజెండా పట్టుకోవాలని నమ్మిన వ్యక్తి సుబ్బారావు అని, గాజువాక ప్రాంత సమస్యలపై ఆయన ఎనలేని పోరాటాలు చేశారని తెలిపారు. మున్సిపల్ కార్మికుల సమస్యలపై ఉద్యమించి విజయాలు సాధించారన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పిలుపునిచ్చారు. సుబ్బారావు వర్ధంతి సభలు విశాఖలోని మల్కాపురం, గాజువాక, మధురవాడ, మద్దిలపాలెం జోన్లలో సోమవారం పలుచోట్ల జరిగాయి. ఆ మహనీయునికి కార్మికులు ఘన నివాళ్లర్పించారు.

వార్తలు 4లో..

పింఛన్లపై రాజకీయ రగడ

వార్త 8లో..

ఎపి పీజీ సెట్ - 2024 నోటిఫికేషన్ విడుదల

వార్త మెయిన్‌లో..

24 మంది వాలంటీర్లు రాజీనామా

వార్త మెయిన్‌లో..

టెన్త్ మూల్యాంకనం ప్రారంభం

ప్రజాశక్తి - ఆరిలోవ, అనకాపల్లి : పదో తరగతి పబ్లిక్ పరీక్షల మూల్యాంకనం సోమవారం ప్రారంభమైంది. అందుకు అన్ని ఏర్పాట్లూ విద్యాశాఖ చేసింది. ఈ ఏడాది పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 18న ప్రారంభమై 30 వరకూ జరిగిన సంగతి తెలిసిందే. పరీక్షల మూల్యాంకనం సోమవారం నుంచి విశాఖ నగరంలోని రైల్వేస్టేషన్ సమీపంలోగల జూబ్లీ హైస్కూల్, సోఫియా జూనియర్ కాలేజీల్లో ప్రారంభించారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 వరకు మూల్యాంకనం కొనసాగింది. 99 మంది ఛీఫ్ వాల్యూవేటర్లు, 601 మంది అసిస్టెంట్ వాల్యువేటర్లు, 199 మంది స్పెషల్ అసిస్టెంట్లు ఈ మూల్యాంకనంలో పాల్గొన్నారు. ఈ నెల 8 వరకు ఈ ప్రక్రియ కొనసాగనుంది. మూల్యాంకనానికి సుమారు 1,76,924 పేపర్లు కేటాయించినట్లు విశాఖ జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్.చంద్రకళ తెలిపారు. మూల్యాంకన కేంద్రంలో ఉపాధ్యాయులకు ఎటువంటి అసౌకర్యమూ లేకుండా అన్ని ఏర్పాట్లూ చేసినట్లు తెలిపారు. చల్లని మంచినీటి సదుపాయం, మజ్జిగ సమకూర్చినట్లు వెల్లడించారు. మొదటి రోజు మూల్యాంకన కేంద్రాలను విద్యాశాఖ ప్రాంతీయ సంచాలకులు విజయభాస్కర్ సందర్శించి తగు సూచనలు చేశారన్నారు.

అనకాపల్లిలో స్థానిక ఎఎంఎఎ హైస్కూల్, జివిఎంసి పట్టణ బాలికల ఉన్నత పాఠశాల, గవరపాలెం బాలుర ఉన్నత పాఠశాలలో మూల్యాంకనం జరుగుతోంది. సుమారు లక్షా 97 వేల పరీక్ష పేపర్లను మూల్యాంకనం చేస్తున్నారు. ఎఎంఎఎ హైస్కూల్లో ఫిజికల్ సైన్స్, బయాలజీ, సోషల్ స్టడీస్, అలాగే పట్టణ బాలికల ఉన్నత పాఠశాలలో గణితం, ఆంగ్లం, గవరపాలెం బాలుర ఉన్నత పాఠశాలలో తెలుగు, హిందీ పేపర్లను మూల్యాంకనం చేస్తున్నారు. ఎఎంబిఎ హైస్కూల్‌లో 400 మంది చీఫ్ ఎగ్జామినర్లు, అసిస్టెంట్ ఎగ్జామినర్లు, స్పెషల్ అసిస్టెంట్లు, అలాగే బాలికల ఉన్నత పాఠశాలలో 300 మంది సిబ్బంది, గవరపాలెం ఉన్నత పాఠశాలలో సుమారు 300 మంది సిబ్బంది మూల్యాంకనం మిగతా 2లో..

కూటమి ఆత్మీయ సమావేశంలో..

తెలుగు తమ్ముళ్ల వీరంగం

- యలమంచిలి టికెట్‌ను జనసేనకు కేటాయించడంపై మండిపాటు
- సమన్వయ సమావేశం వాయిదా వేయాలంటూ కుర్చీలు విసురుకున్న వైనం
- ప్రగడ నాగేశ్వరరావు తీరుతో ఖంగుతిన్న సీనియర్లు

ప్రజాశక్తి - యలమంచిలి : టిడిపి, జనసేన, బిజెపి కూటమిలో విభేదాలు నివురుగప్పిన నిప్పులా ఉన్నాయి. అవి పలుచోట్ల బయటపడుతూ వస్తున్నాయి. యలమంచిలిలో సోమవారం ఈ సీన్ మళ్లీ కనిపించింది. అధిష్టానం సూచన మేరకు టిడిపి జిల్లా అధ్యక్షుడు బుద్ద నాగజగదీశ్వరరావు అధ్యక్షతన సోమవారం పొత్తులో అనుసరించాల్సిన వ్యూహంపై యలమంచిలి మెయిన్‌రోడ్డు సమీపంలో నియోజకవర్గ స్థాయి సమన్వయ కమిటీ ఆత్మీయ సమావేశాన్ని సీనియర్ నాయకులు, మాజీ ఎంపీ పప్పల చలపతిరావు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ప్రగడ నాగేశ్వరరావుతో పాటు సీనియర్ నాయకులందరికీ సమావేశ వివరాలు తెలియజేశారు. అయితే, సమావేశం మొదలైన తర్వాత కార్యకర్తలు ప్రగడకు అనుకూలంగా నినాదాలు చేస్తూ టికెట్ దక్కాల్సిన ప్రగడకు మొండిచేయి చూపడం సరి కాదని, ఆయనకే టిక్కెట్ వచ్చేలా అధిష్టానంపై ఒత్తిడి తేవాలని డిమాండ్ మిగతా 2లో..



గ్రూపులుగా విడిపోయి ఘర్షణ పడుతున్న టిడిపి కార్యకర్తలు

మొదటి పేజీ తరువాయి..

పెరుగుతున్న ఎండలు

వాతావరణ కేంద్రం అధికారుల తాజా నివేదిక వెల్లడిస్తోంది. పర్యావరణ అసమతుల్యత కారణంగా వాతావరణంలో అసహజమైన మార్పులు చోటు చేసుకుంటున్నాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా ఎండల వేడిమితో శీతల పానీయాలకు డిమాండ్ పెరిగింది. జ్యూస్ సెంటర్లు, చెరుకు బండ్లు, కొబ్బరి బొండాల దుకాణాల వద్ద జనతాకిడి పెరిగింది.

తెలుగు తమ్ముళ్ల వీరంగం

చేశారు. జనసేనకు ఈ టికెట్ కేటాయించడం సరికాదన్నారు. మొత్తానికి తెలుగు తమ్ముళ్లు రెండు గ్రూపులుగా చీలి ఒకరినొకరు తోసుకున్నారు. కుర్చీలు విసిరికొట్టారు. అనంతరం ప్రగడ నాగేశ్వరరావు మాట్లాడుతూ తన ఆధ్వర్యంలో జరగాల్సిన సమావేశాన్ని పప్పల చలపతిరావు నిర్ణయించడమేంటని, సమవేశాన్ని వాయిదా వేస్తున్నానని ప్రకటించారు. త్వరలోనే మరో సమావేశం ఏర్పాటు చేస్తానని ఆయన వెళ్లిపోవడంతో నాయకులంతా విస్తుపోయారు.

అనంతరం పప్పల చలపతిరావు మాట్లాడుతూ కూటమి పొత్తు ఖరారైన తర్వాత తెలుగుదేశం, జనసేన, బిజెపికి చెందిన నాయకులు కలిసి పనిచేయడానికి అధిష్టానం నిర్ణయించిందని, యలమంచిలి అసెంబ్లీ నియోజకవర్గం పొత్తులో భాగంగా జనసేనకు కేటాయించారని, ఈ క్రమంలోనే ఆ పార్టీ నేత సుందరపు విజయకుమార్ అన్ని పార్టీలను కలుపుకొని ప్రచారం ప్రారంభించారని తెలిపారు. అయితే బహిరంగంగా మూడు పార్టీల నాయకులూ ఒకే వేదిక పై నుంచి ప్రచారం మాత్రం మొదలు పెట్టలేదన్నారు. ఈ క్రమంలో అధిష్టానం సూచన మేరకు జిల్లా అధ్యక్షులు నాగజగదీశ్వరరావు అధ్యక్షతన సోమవారం పొత్తులో అనుసరించాల్సిన వ్యూహం గురించి మాట్లాడడానికి అందరికీ చెప్పి సమావేశం ఏర్పాటు చేశానని తెలిపారు. ఇలా రసాభాసకు పాల్పడడం సబబుకాదని అన్నారు. సమావేశానికి నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు చెందిన సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మండల పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, మాజీ సర్పంచ్‌లు హాజరయ్యారు. సమావేశం రసాభాస సంగతి తెలుసుకొని బిజెపి అనకాపల్లి పార్లమెంట్ అభ్యర్థి సిఎం.రమేష్ తమ్ముడు వచ్చి పప్పల చలపతిరావును కలిసినట్టు తెలిసింది.

టెన్త్ మూల్యాంకనం ప్రారంభం

పనిలో ఉన్నట్టు డిఇఒ ఎం.వెంకట లక్ష్మమ్మ తెలిపారు. మూల్యాంకన కేంద్రాలను జి.సాయి శైలజ, సిఆర్‌కె.దేవరాయలు, డిప్యూటీ డిఇఒ పి.అప్పారావు పర్యవేక్షిస్తున్నారన్నారు.



రత్నశేఖరరావుకు జ్ఞాపిక అందజేస్తున్న పోర్టు ఛైర్మన్ అంగముత్తు

పోర్టు ట్రాఫిక్ మేనేజర్‌కు ఘన సత్కారం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : 2023 - 24 ఆర్థిక సంవత్సరంలో సరుకు రవాణాలో విశాఖపట్నం పోర్టు నూతన రికార్డులను నెలకొల్పి చరిత్ర పుటల్లో తన పేరును పునర్లిఖించిన సందర్భంగా పోర్టు ఛైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు ఈ ఘనతను సాధించడంలో కృషి చేసిన ట్రాఫిక్ మేనేజర్ బి.రత్నశేఖరరావును ఘనంగా సత్కరించారు. పోర్టు చరిత్రలోనే అత్యధిక సరుకు రవాణా చేయడంలో రత్నశేఖరరావు పాత్ర ఎనలేనిదని కొనియాడారు. ఆయన కృషి, నిరంతర శ్రమతోనే తాజా రికార్డు సాధ్యమైందన్నారు. పోర్టు పరిపాలన భవనంలోని బోర్డు రూంలో సోమవారం జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో పోర్టు ఉన్నతాధికారులు, పోర్టు చీఫ్ విజిలెన్స్ అధికారి పిఎస్ఎల్.స్వామి, కార్యదర్శి టి.వేణుగోపాల్, పోర్టు విభాగాధిపతులు పాల్గొన్నారు.

బాబువి కుటిల రాజకీయాలు : ఝాన్సీ

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు చేస్తున్న కుటిల రాజకీయాలను ఎవరూ నమ్మవద్దని, ఇంటింటికీ వాలంటీర్లు వచ్చి పింఛన్లు పంపిణీ చేసే ప్రక్రియను ఆయనే అడ్డుకున్నారని వైసిపి ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. సోమవారం జివిఎంసి 39వ వార్డులో వారు విస్తృతంగా ప్రచారం చేశారు.

సమర్థులైన నాయకులను ప్రజలు ఎన్నుకోవాలన్నారు. వాలంటీర్లపై నేడు పిచ్చుకపై బ్రహ్మాస్త్రం వేసినట్లుగా చంద్రబాబు వ్యవహరించారని విమర్శించారు. మతాలు, కులాలు పార్టీలో చూడకుండా అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అందజేసిందన్నారు. కార్యక్రమంలో జివిఎంసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి, వైసిపి సీనియర్ నాయకులు ద్రోణంరాజు శ్రీ వాత్సవ్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల అంశాలను మ్యానిఫెస్టోల్లో చేర్చాలి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : వికలాంగుల అంశాలను రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మ్యానిఫెస్టోల్లో చేర్చాలని పలువురు వక్తలు డిమాండ్ చేశారు. అల్లూరి సీతారామరాజు విజ్ఞాన కేంద్రంలో వికలాంగుల నెట్‌వర్క్, పూర్ణమిధం సంఘాల నిర్వహణలో నేషనల్ సెంటర్ ఫర్ ప్రమోషన్ ఆఫ్ ఎంప్లాయిమెంట్ ఫర్ డిజేబుల్డ్ పీపుల్ (న్యూఢిల్లీ) సౌజన్యంతో సోమవారం ఏర్పాటు చేసిన దక్షిణ భారత ప్రాంతీయ సదస్సులో 'రాజకీయ క్షేత్రంలో వికలాంగుల పాత్ర' అన్న అంశంపై పలువురు మాట్లాడారు.



మాట్లాడుతున్న వికలాంగుల నెట్‌వర్క్ నాయకులు శ్రీనివాసులు

తెలుగు రాష్ట్రాల ప్రతినిధులు, పలు వికలాంగుల హక్కుల సంఘాల నేతలు పాల్గొన్నారు. రాబోయే ఎన్నికల్లో వికలాంగులను రాజ్యాధికారంలో భాగస్వాములను చేయాలన్నారు. మూడు కోట్ల మందికిపైగా జనాభా ఉన్న వికలాంగుల అభివృద్ధి కోసం సమగ్రమైన మ్యానిఫెస్టో అవసరమన్నారు. రాబోయే ఎన్నికల్లో 21 రకాల వికలాంగులను పోలింగ్ బూత్‌ల వారీగా గుర్తించి వారి వారి వైకల్యాలను బట్టి అనుకూల ఓటింగ్ సౌకర్యాలు కల్పించాలని ఎన్నికల అధికారులను కోరారు. ఈ సందర్భంగా వికలాంగుల మ్యానిఫెస్టో పోస్టర్‌ను, ప్రతిని అవిష్కరించారు. సెమినార్‌లో న్యూఢిల్లీకి చెందిన ఎన్‌సిపిఇడిపి ప్రతినిధి అక్షయ్, వికలాంగుల నెట్‌వర్క్ తెలుగు రాష్ట్రాల ఇన్‌ఛార్జి నల్గొండ శ్రీనివాసులు, సంస్థ ప్రతినిధి ఇనుముల సతీష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జి జీలకర్ర రమణ, పూర్ణమిధం సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు కావ్య పూర్ణిమ, వైజాగ్ వలంటీర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.సతీష్ పాల్గొన్నారు.

క్రెడాయ్ నూతన కార్యవర్గం ఎన్నిక

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : 2024-25 సంవత్సరానికిగాను క్రెడాయ్ విశాఖపట్నం కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకొంది. ఎన్ఎడి కొత్త రోడ్డు సమీపంలోని మారియట్ హోటల్ ఫెయిర్‌ఫీల్డ్‌లో జరిగిన సాధారణ సమావేశంలో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. క్రెడాయ్ విశాఖపట్నం చాప్టర్ ఛైర్మన్‌గా కెఎస్ఆర్‌కె.రాజు (సాయి), అధ్యక్షులుగా వి.ధర్మేందర్, ఉపాధ్యక్షులుగా ఇ.అశోక్ కుమార్, సిహెచ్.గోవిందరాజు, జి.విజయ్ కుమార్, గౌరవ కార్యదర్శిగా వి.శ్రీను, జాయింట్ సెక్రటరీలుగా కె.శ్రీనివాస్, పి.నరసింహారావు, జి.కార్తీక్, కోశాధికారిగా కెవిఆర్.రాజు (రమేష్), కమిటీ సభ్యులుగా ఎం.కృష్ణమోహన్ రావు, గణపతిరాజు రాజేష్, ఎ.శ్రీనివాసరావు, పవన్ శంక, ఆర్.సుబోధ్ కుమార్, ఆర్.కిరణ్ కుమార్ ఎన్నికయ్యారు. తాజా ఎన్నిక వివరాలను క్రెడాయ్ విశాఖపట్నం గౌరవ కార్యదర్శి వి.శ్రీను తెలిపారు. ఎన్నికల కమిటీ సభ్యులుగా కెఎస్.చంద్రన్, రామకృష్ణారావు వ్యవహరించారు.



ఎన్నికైన క్రెడాయ్ నూతన కార్యవర్గం

ఘనంగా ఎఎఐ 29వ వార్షికోత్సవం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : ఎయిర్ పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా 29వ వార్షికోత్సవ వేడుకలు మంగళవారం ఉదయం విశాఖపట్నం విమానాశ్రయంలో ఘనంగా జరిగాయి. ఎయిర్‌పోర్ట్ డైరెక్టర్ ఎస్.రాజారెడ్డి, ఎఎఐకి చెందిన ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ గత ఏడాది విశాఖ ఎయిర్ పోర్టులో అత్యధికంగా 29.26 లక్షల మంది ప్రయాణికులు రాకపోకలు సాగించారన్నారు. చెక్ పాయింట్లలో ఒకదాన్ని తగ్గించడం, చెక్ ఇన్ కౌంటర్లను 32 నెంబర్లకు పెంచడం, ముందస్తు భద్రతా తనిఖీ సౌకర్యాలను పెంచడం, అరైవల్ ప్రాంతంలో పునరుద్ధరించిన టాయిలెట్ సౌకర్యాలు, మనీ ఎక్స్ఛేంజ్, ఎగ్జిక్యూటివ్ లాంజ్ వంటి కొత్త సౌకర్యాలు సరికొత్త అనుభూతిని కలిగిస్తాయన్నారు. గడిచిన కాలంలో ప్రయాణికుల స్నేహపూర్వక కార్యక్రమాలను చేపట్టామని వెల్లడించారు.

'పింఛన్లు అందకపోవడంతో ఇబ్బందులు'

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : వాలంటీర్ల ద్వారా సకాలంలో పింఛన్లు అందకపోవడంతో వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ఇబ్బంది పడుతున్నారని వైసిపి తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి.సత్యనారాయణ అన్నారు. సోమవారం విశాఖ లాసన్స్ బే కాలనీలోని తన కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వాలంటీర్లు అంటే ఎందుకు అంత భయమని ప్రశ్నించారు. వాలంటీర్లకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని ఎన్నికల సంఘం సూచించినా, హైకోర్టు అభిప్రాయపడినా ఇప్పటికిప్పుడు రెండున్నర లక్షల మందికి ప్రత్యామ్నాయం ఏర్పాటు చేయడం సాధ్యం కాని పని అని తెలిపారు. సచివాలయానికి వెళ్లి పెన్షన్లు తీసుకోవడం కష్టసాధ్యమన్నారు.

వాసుపల్లిని కలిసిన కెకె.రాజు



వాసుపల్లిని సత్కరిస్తున్న కెకె.రాజు

ప్రజాశక్తి- సీతమ్మధార: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఉత్తర నియోజకవర్గ ప్రచారంలో భాగంగా మద్రిపాలెంలో నివాసముంటున్న దక్షిణ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్‌ను ఉత్తర నియోజకవర్గం వైసిపి అభ్యర్థి కెకె. రాజు లో సోమవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. వాసుపల్లికి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తర నియోజకవర్గంలో స్థానిక ఓటర్ల అభ్యర్థనలో సహకరించాలని వాసుపల్లిని కెకె. రాజు కోరారు.దీనిపై వాసుపల్లి స్పందిస్తూ, తనవంతు సహకారం ఉంటుందని, ఉత్తర ఎమ్మెల్యేగా తప్పక విజయం సాధిస్తారని కెకె.రాజుకు భరోసానిచ్చారు. వైసిపి సీనియర్ నేతలు, పెద్దఎత్తున పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

వార్డు వైసిపి కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి- సీతమ్మధార : జివిఎంసి 51వ వార్డు మాధవధార కళింగ నగర్ ప్రాంతంలో వార్డు కార్పొరేటర్ రెయ్యి వెంకటరమణ ఆధ్వర్యంలో వార్డు వైసిపి ఎన్నికల్ల కార్యాలయాన్ని ఉత్తర వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కెకె.రాజు సోమవారం ప్రారంభించారు.

పింఛన్ల పంపిణీపై ఆందోళన వద్దు

పింఛన్ల పంపిణీపై ఆందోళన వద్దని, మళ్లీ లబ్ధిదారుల వద్దకే వచ్చి వాలంటీర్లు అందజేసే రోజు వస్తుందని ఉత్తర నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కెకె.రాజు అన్నారు. సోమవారం 43వ వార్డు వెంకటేశ్వర కాలనీ వద్ద వార్డు కార్పొరేటర్ ఉషశ్రీతో కలసి కెకె.రాజు మార్నింగ్ వాక్ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వృద్ధులు పెన్షన్లు అందలేదని రాజు దృష్టికి తేగా, ఎన్నికల నేపథ్యంలో కొంతమంది నాయకుల స్వార్థంతో పెన్షన్ పంపిణీపై సందిగ్ధత నెలకొందని వివరించారు. ఫ్యాన్‌గుర్తుపై ఓటేసి తనను గెలిపించడం ద్వారా జగన్‌ను మళ్లీ సిఎంను చేయాలని కోరారు. వికెపిసిపిఐఆర్ చైర్మన్ చొక్కాకుల వెంకటరావు, విఎంఆర్‌డిఎ చైర్మన్ సనపల చంద్రమౌళి, ఉత్తర, పశ్చిమ నియోజకవర్గ వైసిపి ఎన్నికల పరిశీలకులు బాణాల శ్రీనివాసరావు, పేడాడ రమణకుమారి, జివిఎంసి డిప్యూటీ ఫ్లోర్‌లీడర్ అల్లు శంకరరావు, కార్పొరేటర్లు సారిపిల్లి గోవింద్, వావిలపల్లి ప్రసాద్, బర్కత్ ఆలీ, కెవిఎన్ శశికళ, వార్డు అధ్యక్షుడు గుజ్జు వెంకటరెడ్డి, పైడి రమణ, దుప్పలపూడి శ్రీను, గంగా మహేష్, ఠాగూర్, సురాబత్తుల తిరుపతి, బైరా వెంకట్, బాధ శ్రీనివాస్, సిర్రా లక్ష్మణ్, కంచు పద్మశేఖర్, మట్టా రాణి, బంగారమ్మ, గరికి రమ, నరసయ, రంజాన్ వల్లి, యం.గోపి, రమణరెడ్డి నేతల కుమార్, హరిపట్నాయక్, బి గోవింద్, అంబటి శైలేష్, ఎం.సునీల్, బొట్ట రాజు పాల్గొన్నారు.

ఆవు, దూడల రక్త నమూనాల సేకరణ



రక్త నమూనాలు సేకరి స్తున్న పశు వైద్యులు

ప్రజాశక్తి -తగరపువలస : భీమిలి మండలం దాకమర్రి ప్రభుత్వ పశు వైద్యశాల కేంద్రంగా సోమవారం పలు ఆవులు, ఆవు దూడల నుంచి వైద్యనిపుణులు, సిబ్బంది రక్త, చర్మ నమూనాలు సేకరించారు. పశువులకు విషజ్వరాలు ప్రబల కుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవడంలో భాగంగా జిల్లా పశు వ్యాధుల నివారణ, పరిశోధన కేంద్రానికి చెందిన పశు వైద్య నిపుణులుపాడి రైతులకు పలు సూచనలు చేశారు. ఎల్ఎస్‌డి వ్యాధి తో ఇటీవల మృతి చెందిన దూడ నుంచి ఇతర పశువులకు వ్యాధులు సోకకుండా చికిత్స, టీకాలు వేశారు. మండల పరిధిలో మూడు నెలలు పైబడిన ఆవు దూడలన్నింటికి టీకాలు వేయించుకోవాలని పాడి రైతులకు సూచించారు. జిల్లా పశు వ్యాధుల నివారణ, పరిశోధన కేంద్రానికి చెందిన డాక్టర్ హిమజ, దాకమర్రి పశు వైద్యాధికారి డాక్టర్ కాంతికిరణ్, సిబ్బంది పాల్గొన్నారు

మూసేసిన క్యాంటీన్లను తెరిపించండి

• సిజిఎం వర్క్సుకు కార్మిక సంఘాల నేతల వినతి



సిజిఎంకు వినతిపత్రాన్నిస్తున్న కార్మికసంఘాల నేతలు

ప్రజాశక్తి- ఉక్కునగరం : స్టీల్‌ప్లాంట్‌లో మూసేసిన క్యాంటీన్లను వెంటనే తెరిపించే ఏర్పాట్లు చేయాలని కార్మికులు కోరారు. ఈ మేరకు సోమవారం సిజిఎం వర్క్స్ సోధ్బీను కలిసిన కార్మిక సంఘాల నేతలు వినతిపత్రం అందజేశారు. సోమవారం ఉదయం నుంచి క్యాంటీన్లు మూసేయడం వల్ల టిఫిన్, మధ్యాహ్నం భోజనాలకు కార్మికులు తీవ్రమైన ఇబ్బంది పడ్డారని కార్మిక సంఘాల నేతలు విన్నవించారు. ఉద్యోగులు, కార్మికుల వేతనాలు సక్రమంగా చెల్లించని పరిస్థితుల్లో వారి జీతాల నుంచి కట్ అయి క్యాంటీన్ కాంట్రాక్టర్ చెల్లించాల్సిన నిధులు ఇవ్వకపోవడంతో క్యాంటీన్‌లను మూసేశారన్నారు. వెంటనే సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి క్యాంటీన్‌ను తెరిపించే ఏర్పాట్లు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికులు, ఉద్యోగులకు మధ్యాహ్న భోజనాలు, టిఫిన్లకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని కోరారు. దీనిపై సిజిఎం వర్క్స్ సోధ్బీ స్పందిస్తూ క్యాంటీన్ యాజమాన్యాలతో మాట్లాడుతున్నామని, తక్షణమే తెరిపించేందుకు ప్రయత్నిస్తున్నామని, లేని పక్షంలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తామని హామీనిచ్చారు. కాగా ఉద్యోగుల జీతాల చెల్లింపులపై నిర్దిష్ట సమయం చెప్పక పోవడంపై అసహనం వ్యక్తం చేసిన కార్మికసంఘాల నేతలు, తగు చర్యలు చేపట్టకుంటే ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఎయు డిగ్రీ సెమిస్టర్ ఫలితాల్లో 'శ్రీకృష్ణ' విద్యార్థుల ప్రతిభ



విద్యార్థినులను అభినందిస్తున్న కళాశాల చైర్మన్

ప్రజాశక్తి -తగరపువలస : ఎయు విడుదల చేసిన 5,3 సెమిస్టర్ ఫలితాల్లో స్థానిక శ్రీకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు కళాశాల చైర్మన్ బి నరసింగరావు, ప్రిన్సిపల్ జె సతీష్‌కుమార్ తెలిపారు. ఎంపిసిఎస్ 5వ సెమిస్టర్‌లో ఎం.లోహితకు 10 పాయింట్లకు గాను 9.30, ఎ.హరిత, బి గాయత్రి, ఎం వెంకటలక్ష్మికి 9.20 పాయింట్లు వచ్చినట్లు తెలిపారు. 3 వ సెమిస్టర్‌లో ఎ.కుందనకు 9.26 పాయింట్లు, ఎన్ తేజస్వినికి 9.15 పాయింట్లు దచ్చాయన్నారు. ఇంకా 9పాయింట్లు దాటి 20 మంది, 8 పాయింట్లు దాటి 50 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. కాలేజీలో మొత్తంగా 97 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. సోమవారం కళాశాలలో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు

కష్టపడి పనిచేసే వారికి గుర్తింపునివ్వాలి



సమిష్టిగా పనిచేస్తామని సంకేతమిస్తున్న టిడిపి నేతలు

ప్రజాశక్తి -ఆనందపురం : అధిష్టానం నిర్ణయం శిరోధార్యమైనా, ముందు నుంచి పార్టీకోసం కష్టబడిన కోరాడ రాజుబాబులాంటి వారికి తగిన గుర్తింపు ఇవ్వాల్సిన అవసరం ఉందని పలువురు టిడిపి నేతలు స్పష్టం చేశారు. భీమిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోరాడ రాజబాబును కాదని, గంటా శ్రీనివాసరాకు టిక్కెట్ కేటాయించిన నేపథ్యంలో పార్టీ కేడర్‌లో నెలకొన్న అయోమయం, మున్ముందు అనుసరించాల్సిన వైఖరిని స్పష్టం చేసే ఉద్దేశ్యంతో సోమవారం గంభీరంలో సర్పంచుల సంఘం అధ్యక్షులు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావు, బలిరెడ్డి మల్లికార్జునరావు, మాజీ ఎంపిపి చెన్న వరలక్ష్మి నర్సింగరావు ఆధ్వర్యంలో మండలస్థాయి పార్టీ విస్తృతస్థాయిసమావేశం నిర్వహించి, అనేక అంశాలపై చర్చించారు.

భీమిలి టిడిపి టిక్కెట్ గంటాకు కేటాయించిన తర్వాత కొందరు నేతలు వెళ్లి అయనకు అభినందనలు తెలిపిన నేపథ్యంలో రాజబాబు అనుచరులుగా ఉన్నవారంతా అయోమయంలో ఉన్నారన్నారు. ఇటీవల రాజబాబు సమావేశం నిర్వహించి కష్టబడిన తనను గుర్తించకుండా స్థానికేతరుడైన గంటాకు సీటు కేటాయించారంటూ ఆగ్రహం వ్యక్తం చేసిన ఉదంతాన్ని సమావేశంలో చర్చించారు.

చివరకు ఒక నిర్ణయానికి వస్తూ, పార్టీ ఎవరికి టిక్కెట్ ఇచ్చినా దానికి కట్టుబడి, అందరం సమిష్టిగా విజయానికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇదే సందర్భంలో ముందునుంచి కష్టబడిన రాజబాబుకు తగిన ప్రాధాన్యత, గుర్తింపునిస్తూ, కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు ఆయనతో సమావేశమై అన్ని అంశాలను చర్చించాలని సూచించారు. మున్ముందు జరిగే పరిణామాలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుని ముందుకు సాగుదామని, అంతవరకు ఎవ్వరూ తొందర పడవద్దని సమావేశంలో నిర్ణయించినట్లు వానపల్లి ముత్యాలరావు, మల్లికార్జునరావు (చంటి), నర్సింగరావు, మీసాల సత్యనారాయణ వెల్లడించారు. సమావేశంలో తాట్రాజ్ అప్పారావు, చెన్న నర్సింగరావు, శ్రీనాథ్ నారాయణరావు, బొద్దపు శ్రీను, మీసాల సత్యనారాయణ, గన్‌రెడ్డి రమేష్, దొరబాబు, కంచరాపు శ్రీను కంచిబోయిన శ్రీను, దుక్క రమణ కర్రోతు సత్యనారాయణ, ఎర్ర బంగారునాయుడు, దొంతల కనకరాజు, లోడగల వెంకటరావు, అంగటి రాము పాల్గొన్నారు

పోలీసుల విస్తృత తనిఖీలు

ప్రజాశక్తి- సీతమ్మధార : సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలీసుయంత్రాంగం పూర్తి అప్రమత్తమై ముమ్మర తనిఖీలను నిర్వహిస్తోంది. స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఎస్‌పి బి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఎఎస్‌పి సుబ్బారావు ఆధ్వర్యంలో విశాఖ రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో డాగ్స్‌స్క్వాడ్‌తో ముమ్మర తనిఖీలు నిర్వహించారు.తనిఖీల్లో సిఐ రాజులనాయుడు, ఎస్ఐ ముసలినాయుడు, సిబ్బంది పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి -మధురవాడ : మండుతున్న ఎండల నేపథ్యంలో బాటసారుల దాహార్తిని తీర్చడానికి ఎండాడ, రుషికొండ ప్రధాన రహదారిలో స్కైలైన్ అపార్ట్‌మెంట్స్ వద్ద అనన్య ఛారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు శాఖరి మురళీకృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఎనిమిదోవార్డు జనసేన పార్టీ అధ్యక్షుడు శాఖరి శ్రీనివాస్ సోమవారం ప్రారంభించారు. తొలిరోజున మజ్జిగ, అరటిపళ్ళు అందజేశారు. దుర్గాలమ్మ ఆశీస్సులతో ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని, వేసవి ముగిసే వరకు ప్రతిరోజూ దాహార్తులకు మజ్జిగ అందజేస్తామనిశ్రీనివాస్ అన్నారు.

నేరాలు ఘోరాలు

కడుపునొప్పి తాళలేక వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-కె.కోటపాడు : కడుపు నొప్పి భరించలేక పురుగుమందు తాగి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని కె.సంతపాలెంలో చోటుచేసుకుంది. కె.కోటపాడు ఎస్సై లక్ష్మీనారాయణ తెలియజేసిన వివరాలు ప్రకారం... మండలంలోని కె.సంతపాలెం గ్రామానికి చెందిన అనపర్తి దుర్గాలు (43) కొన్ని సంవత్సరాలుగా కడుపునొప్పితో బాధపడుతున్నాడు. శనివారం రాత్రి దుర్గాలుకు విపరీతమైన కడుపునొప్పి రావడంతో అది భరించలేక పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ఇది గమనించిన కుటుంబ సభ్యులు హుటాహుటిన కె.కోటపాడు సిహెచ్‌సికి తరలించి ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం విశాఖ కేజీహెచ్‌కు తరలించారు. అక్కడ పరిస్థితి విషమించి మృతి చెందాడు. మృతుని భార్య దేవుడమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

చిట్టీల సొమ్ము చెల్లింపులో మోసం

మహిళకు రెండేళ్ల జైలుశిక్ష

రూ.10 వేలు జరిమానా

ప్రజాశక్తి- విశాఖ లీగల్ : చిట్టీల సొమ్ము కట్టించుకుని, చెల్లింపులు జరపకుండా మోసగించిన వ్యక్తికి రెండేళ్ల కఠిన జైలుశిక్ష, రూ.పది వేలు జరిమానా విధిస్తూ సోమవారం నాలుగవ మహా నగర మెజిస్ట్రేట్ టి వెంకట రాజేష్‌కుమార్ తీర్పునిచ్చారు. జరిమానా చెల్లించని పక్షంలో మరో రెండు నెలలు సాధారణ జైలుశిక్ష అనుభవించాలని తీర్పులో పేర్కొన్నారు. ఈ కేసులో బాధితుల తరుపున వాదనలు వినిపించిన అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ మైలిపల్లి ఆదినారాయణ ఇచ్చిన సమాచారం...

గొల్లలపాలెం, పితానిదిబ్బ ఏరియాకు చెందిన మన్యాల వరలక్ష్మి విశాఖపట్నంలోని సెవెన్ హిల్స్ ఆసుపత్రిలో ఉద్యోగం చేసేది. సహచర ఆసుపత్రి సిబ్బంది 11 మందిని నమ్మించి, వారి వద్ద నుంచి నెలనెలా రూ.13 వేలు చొప్పున చిట్టీలను కట్టించింది. చివరకు లబ్ధిదారులు పాటపాడిన తర్వాత చెల్లింపులు వచ్చేసరికి వారికి ఇవ్వకుండా రూ.18లక్షల పైబడి ఇవ్వకుండా మోసగించింది.

దీనిపై బాధితుల్లో ఒకరైన చిరికి లీలావతి 2020 జనవరి 11న మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా, అప్పటి ఎస్ఐ జె.ధర్మేంద్ర కేసు నమోదు చేసి, దర్యాప్తు అనంతరం నేరాభియోగ పత్రాన్ని కోర్టులో దాఖలు చేశారు. దీనిపై విచారణ జరిపిన న్యాయమూర్తి, చిట్టీల సొమ్ము చెల్లింపుల్లో మోసం జరిగినట్లు నిర్ధారణకు వచ్చి జైలు, జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు.

విద్యార్థిని ఆత్మహత్య కారకులను శిక్షించాలి

ప్రజాశక్తి -మధురవాడ : కొమ్మాది చైతన్య కళాశాలలో డిప్లమో విద్యార్థిని ఆత్మహత్యకు బాధ్యులపై కఠినచర్యలు చేపట్టాలని కోరుతూ ఎబివిపి ఆధ్వర్యంలో కుటుంబసభ్యులు కాలేజీ వద్ద నిరసన ఆందోళన చేపట్టారు. విద్యార్థి మృతికి యాజమాన్యం నిర్లక్ష్యమే కారణమని, బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సిఐ వై.రామకృష్ణకు సమస్యను విన్నవించారు. దీనిపై సిఐ రామకృష్ణ స్పందిస్తూ, ఇప్పటికే సంఘటనపై పలుసెక్షన్లతోపాటు పోక్సోచట్టం కింద కేసు నమోదు చేశామన్నారు. కేసు దర్యాప్తునకు నగర పోలీస్‌కమిషనర్ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారన్నారు. తొందరలోనే కేసు విచారణను కొలిక్కి తీసుకొచ్చి, నిందితులను పట్టుకుంటామన్నారు.

నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన

ప్రజాశక్తి - మధురవాడ: భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినియం వంటి నూతన క్రిమినల్ చట్టాలపై గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో నాలుగు రోజుల పాటు జరిగే అవగాహన సదస్సు సోమవారం ప్రారంభమైంది. ఒడిశా కిట్ విశ్వవిద్యాలయం మానవ హక్కుల చట్టాల విభాగం చైర్‌పర్సన్ ప్రొఫెసర్ భవానీ ప్రసాద్ పండా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.. ఇండియన్ పీనల్ కోడ్ చారిత్రక నేపథ్యంతో పాటు భారతీయ న్యాయ సంహిత గూర్చి వివరించారు. కార్యక్రమానికి గీతం స్కూల్ ఆఫ్ లా డైరక్టర్ ప్రొఫెసర్ అనితారావు అధ్యక్షత వహించారు.


ఏయు వృక్షశాస్త్ర విభాగానికి నూతన ప్రాజెక్టు



ప్రొఫెసర్లను అభినందిస్తున్న ఎయు విసి

ప్రజాశక్తి- ఎంవిపి కాలనీ : ఆంధ్ర విశ్వవిద్యాలయం వృక్షశాస్త్ర విభాగం, బొటానికల్ గార్డెన్‌కు కేంద్ర ప్రభుత్వ అటవీ పర్యావరణశాఖకు చెందిన బొటానికల్ సర్వే ఆఫ్ ఇండియా నుంచి నూతన ప్రాజెక్టు మంజూరైంది. ఈ ప్రాజెక్టులో భాగంగా అంతరించిపోతున్న స్థానిక వృక్షజాతులను సేకరించి ఆంధ్ర విశ్వవిద్యాలయం వృక్ష శాస్త్ర విభాగ నర్సరీల ద్వారా సంరక్షిస్తారు. పర్యావరణంతో ముడిపడి ఉన్న నూతనప్రాజెక్టును సాధించడంపై ఎయు విసి ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి హర్షం వ్యక్తం చేశారు. జాతీయ అంతర్జాతీయ సందర్శకులకు, విద్యార్థులకు, పరిశోధనలకు ఒక జ్ఞాన కేంద్రంగా ఇది నిలుస్తుందన్నారు. ప్రాజెక్ట్ ఇన్వెస్టిగేటర్లు ఆచార్య ఎస్‌బి పడాల్, ఆచార్య బి.సుజాత, ఆచార్య పికె.రత్నకుమార్, విభాగాధిపతి ఆచార్య డి.సంధ్యా దీపిక, ఆచార్య బి సంధ్యశ్రీ, ఆచార్య పి. బలరామస్వామి యాదవ్, విభాగ ఆచార్యులను అభినందించారు. కార్యక్రమంలో హెర్బేరియం మ్యూజియం క్యూరేటర్ డాక్టర్ జె. ప్రకాశరావు పాల్గొన్నారు


జనసేన ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్‌గా వినయసుధ



వినయసుధను అభినందిస్తున్న పంచకర్ల, జనసేన నేతలు

ప్రజాశక్తి- పెందుర్తి : జనసేన ఉత్తరాంధ్ర కోఆర్డినేటర్‌గా వినయసుధను ఆ పార్టీ అధిష్టానం నియమించింది. సోమవారం 97వ వార్డు సుజాతనగర్ ఇంద్రాణి ఫంక్షన్ హాల్‌లో కూటమి అభ్యర్థి పంచకర్ల రమేష్‌బాబు, 94వ వార్డు జనసేన అధ్యక్షురాలు పిన్నింటి పార్వతి, గొన్న రమాదేవి, ఇందుల రమణ గల్లా శ్రీనివాసరావు తదితరులు వినయసుధను అభినందించారు.ఈ సందర్భంగా వినయసుధ మాట్లాడుతూ అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ అభివృద్ధికి, కూటమి అభ్యర్థుల గెలుపునకు కృషి చేస్తానన్నారు.

51వ వార్డు టిడిపి అధ్యక్షునిగా కీర్తి



సనపల కీర్తికి నియామక పత్రాన్ని అందజేస్తున్న గండి బాబ్జి

ప్రజాశక్తి -మాధవధార : తెలుగుదేశం పార్టీ 51వ వార్డు అధ్యక్షులుగా సనపల కీర్తి నియమితులయ్యారు ఈ మేరకు నియామక పత్రాన్ని విశాఖపట్నం పార్లమెంటరీ నియోజకవర్గ టిడిపి అధ్యక్షులు గండి బాబ్జి అందజేశారు. ఈ సందర్భంగా వార్డులో పార్టీ బలోపేతానికి తద్వారా రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చేలా కృషి చేయాలని బాబ్జీ సూచించారు. మాజీ కార్పొరేటర్ సనపల సీతారామాంజనేయులు కుమారుడు సనపల కీర్తికి పార్టీ వార్డు అధ్యక్ష పదవిని ఇవ్వడంపై పలువురు హర్షం వ్యక్తం చేసి అభినందించారు. ఈ సందర్భంగా సనపల కీర్తి మాట్లాడుతూ పార్టీ ఆదేశాలకు అనుగుణంగా పనిచేస్తానన్నారు. తనకు అండగా ఉన్న టిడిపి నేతలు, కార్యకర్తలు, అభిమానులకు సనపల కీర్తి అభినందనలు తెలిపారు.

ఎర్ర జెండాతోనే అభివృద్ధి

సుబ్బారావు ప్రథమ వర్ధంతి సభలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యులు లోకనాథం



సుబ్బారావు ప్రథమ వర్ధంతి సభలో మాట్లాడుతున్న ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి - గాజువాక : ఎర్రజెండాతోనే ప్రజలకు అభివృద్ధి, మేలు జరుగుతుందని నమ్మిన వ్యక్తి జి.సుబ్బారావు అని, సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.లోకనాథం అన్నారు. సోమవారం గాజువాక సిఐటియు కార్యాలయం వద్ద నిర్వహించిన సుబ్బారావు ప్రథమ వర్ధంతిసభలో మాట్లాడుతూ, ప్రతి కార్మికుడూ ఎర్రజెండా పట్టుకోవాలని నమ్మిన వ్యక్తి సుబ్బారావని,గాజువాక ప్రాంత సమస్యలపైనా మున్సిపల్ కార్మికుల వేతనాల పెంపునకు పోరాటం చేశారన్నారు. నమ్మిన సిద్ధాంతం కోసం తుదిశ్వాస విడిచే వరకు పనిచేశారన్నారు. సంపద అనేది ఆదానీ, అంబానీ వంటి కొందరికే పరిమితం కాకుండా అందరికీ దక్కాలని, నవ సమాజ స్థాపనకు సుబ్బారావు పరితపించేవాడన్నారు. సుబ్బారావు ఆశయాలను నిలబెట్టాలంటే, ఎర్రజెండా తరపున గాజువాక నియోజకవర్గం నుంచి పోటీలో ఉన్న అభ్యర్థిని చట్టసభలకు పంపించాలని,. అదే సుబ్బారావుకు ఘనమైన నివాళి అవుతుందన్నారు.
ఎపి మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యు. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ, దేశంలో దోపిడీ సమాజం పోయి, కార్మికరాజ్యం రావాలని నమ్మి, దానికోసమే పాటుబడిన వ్యక్తి సుబ్బారావు అన్నారు దీనికోసం ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొన్నారు. ఎర్రజెండాతోనే సామాన్య ప్రజానీకానికి మంచి జరుగుతుందని విశ్వసించేవాడన్నారు. జటిలమైన సమస్యలను సైతం సునాయాసంగా, ఆమోదయోగ్యంగా పరిష్కరించగల నేర్పరి సుబ్బారావు అన్నారు. సిఎఎ, ఇడిలతో ప్రజలు, ప్రతిపక్షాల గొంతునొక్కి మళ్లీ అధికారంలోకి రావాలన్న బిజెపి కూటమిని,పరోక్షంగా బిజెపితో అంత కాగుతున్న వైసిపిని ఓడించాలని కోరారు. ప్రభుత్వ సంస్థలకు నెలవైన గాజువాకలో సిపిఎం తరపున పోటీలో ఉన్న అభ్యర్థిని గెలిపించాలని కోరారు.
సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం జగ్గునాయుడు మాట్లాడుతూ, నివాసప్రాంతాల సమస్యలపై సుబ్బారావుపోరాడేవారని, ఆయన నిర్మించిన సంఘాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.. డాక్టర్ ఎం.రమేష్‌కుమార్ మాట్లాడుతూ, సుబ్బారావు భౌతికంగా లేకపోయినా, ఆయన ఆశలు, ఆశయాలు సజీవంగా ఉన్నాయన్నారు. సుబ్బారావు సతీమణి జి మణి మాట్లాడుతూ, తన భర్త ఇచ్చిన స్ఫూర్తితో చివర వరకు సిపిఎంలో పనిచేస్తానని, ఆయన ఆశయ సాధన లక్ష్యంగా ముందుకు వెళతానన్నారు. జివిఎంసి కాంట్రాక్టు వర్కర్ల యూనియన్ గౌరవాధ్యక్షుడు పి వెంకటరెడ్డి మాట్లాడుతూ, సుబ్బారావు మరణం గాజువాకకు తీరని లోటు అన్నారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాజు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో ఐద్వా జిల్లా కార్యదర్శి వై సత్యవతి, సిఐటియు .జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, కెఎం శ్రీనివాసరావు, ఆర్‌కెఎస్‌వివిఎస్ కుమార్, సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి గంగారావు, గాజువాక జోన్ కార్యదర్శి ఎం రాంబాబు, సిఐటియు జోన్ నాయకులు లోకేష్, డి రమణ, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు. ముందుగా సుబ్బారావు చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. మౌనం పాటించి సంతాపం తెలిపారు.

కార్మిక నేత సుబ్బారావుకు ఘననివాళి



సుబ్బారావుకు నివాళులర్పిస్తున్న జగ్గునాయుడు, తదితరులు

గాజువాక: శీలానగర్ అప్‌కీపింగ్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సుబ్బారావు ప్రథమ వర్ధంతి సభ నిర్వహించారు. సుబ్బారావు చిత్రపటానికి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం జగ్గునాయుడు, 78 వ వార్డు సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు, అసోసియేషన్ అధ్యక్షులు పిఎస్ఎన్ రాజు పూల మాలలు వేసి నివాళు లర్పించారు. అసోసియేషన్ కార్యదర్శి వై సత్యవతి అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో జగ్గునాయుడు, డాక్టర్ గంగారావు, ఎస్ జ్యోతీశ్వరరావు, ఎం,రాంబాబు, అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎస్ సత్యారావు మాట్లాడుతూ, సుబ్బారావు చేసిన సేవలనుకొనియాడారు. అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ సభ్యులు శ్రీనివాస్ అధికారి వందన సమర్పణ చేసిన కార్యక్రమంలో ఎస్‌డివివిఎస్ శ్రీనివాస్ జి మణి, రాధ, మార్థమ్మ, రామలక్ష్మి, వాణి, లక్ష్మి, జానకి, కాలనీవాసులు పాల్గొన్నారు.
ఎంవిపి.కాలనీ : కార్మిక పక్షపాతి, ప్రజల ఆశాజ్యోతి గొల్లపల్లి సుబ్బారావు అని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్ కొనియాడారు. జి.సుబ్బారావు ప్రథమ వర్ధంతి సభ మద్దిలపాలెంలోని పిఠాపురం కాలనీలో ఉన్న సిఐటియు కార్యాలయం వద్ద జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జరిగింది. తొలుత సుబ్బారావు చిత్రపటానికి సిఐటియు సీనియర్ నాయకులు పీతల అప్పారావు, అనపర్తి అప్పారావు, నాయకులు కుమార్, జెఆర్.నాయుడు, ఆదినారాయణ, కుమారి, వెంకటరావు, శ్రీను, రాజు, వరలక్ష్మి, విజయలు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. యూనియన్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వి.కృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో కుమార్ మాట్లాడారు. సుబ్బారావు మున్సిపల్ కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉద్యమాలు నడిపి విజయాలు సాధించారన్నారు.
మధురవాడ: కార్మిక సమస్యల పరిష్కారానికి, శ్రమజీవుల రాజ్యస్థాపనకు ం ఉద్యమించడమే జి.సుబ్బారావుకిచ్చే నిజమైన నివాళులు అని సిఐటియు మధురవాడ జోన్ ఉపాధ్యక్షులు డి అప్పలరాజు అన్నారు. సోమవారం సుబ్బారావు మొదటి వర్ధంతిని 5,7 వార్డులలో నిర్వహించారు. జివిఎంసి వార్డ్ కార్యాలయం వద్ద సుబ్బారావు చిత్రపటానికి ఎస్‌ఐ కాకర శ్రీను,యూనియన్ నాయకులు కిరణ్ నరేంద్ర ఇతర కార్మికులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏడవ వార్డులో సుబ్బారావు చిత్రపటానికి మున్సిపల్ యూనియన్ జోన్ అధ్యక్షులు ఎస్ రామప్పడు నివాళులర్పించారు. యూనియన్ నాయకులు బి రాంబాబు, వి గోవింద, ఆర్ రవి, వై చిన్న, నరసయ్యమ్మ, సుజాత, బి రాజు, శ్రీను పాల్గొన్నారు.
పిఎం పాలెం: విశాఖ జిల్లాలో కార్మిక పోరాటాలకు సుబ్బారావు నాయకత్వం వహించి, విజయాలు వైపు కార్మిక వర్గాన్ని నడిపించారని మున్సిపల్ వర్కర్స్ యూనియన్ మధురవాడ జోన్ నాయకులు సిహెచ్ శేషుబాబు అన్నారు. .పిఎం.పాలెం బేతని చర్చ్ ప్రాంతంలో సుబ్బారావు మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. వార్డు అధ్యక్షులు బి అప్పారావు, కె నాగరాజు, డి సూరిబాబు, కార్యదర్శులు కే శ్రీను బి.ఆదిలక్ష్మి, కె.శుభ, కె.అర్జునమ్మ, లలిత పాల్గొన్నారు.
ములగాడ : కష్టజీవుల ఉద్యమ నేత జి సుబ్బారావు ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని మల్కాపురం జోన్ 58, 59, 60 వార్డుల్లో జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సుబ్బారావు చిత్రపటానికి యూనియన్ గౌరవ అధ్యక్షులు, సిఐటియు మల్కాపురం జోన్ ప్రధాన కార్యదర్శి ఆర్ లక్ష్మణమూర్తి పూలమాలవేసి నివాళులర్పించారు. సిఐటియు జోన్ అధ్యక్షులు కె.రమణ, నాయకులు బి.రాంబాబు, డి.రాము, రాజు, తిరుపతిరావు గంగులు, అప్పారావు ఆదినారాయణ, రైల్ బాబు, కుమార్, వెంకటేష్, ఎన్ దేవి, ఆదిలక్ష్మి, అప్పలకొండ, దుర్గా వార్డు ఇన్‌స్పెక్టర్లు, మేస్త్రీలు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.



పిఎం.పాలెంలో పారిశుధ్య కార్మికుల నివాళి



మద్దిలపాలెంలో జోహార్లర్పిస్తున్న కార్మిక నేతలు

అన్నసమారాధన

ప్రజాశక్తి -ఆనందపురం : మండలంలోని కుసులవాడ పంచాయతీలో సర్పంచ్ మహంతి వెంకటలక్ష్మి శివాజీ ఆధ్వర్యంలో ప్రసన్న ఆంజనేయస్వామి ఆలయం విగ్రహప్రతిష్ఠ సోమవారం ఘనంగా నిర్వహించారు. భీమిలి ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు అన్నదానంలో పాల్గొని, స్వయంగా భక్తులకు వడ్డించారు. నాలుగు వేలమంది భక్తులు అన్నప్రసాదం స్వీకరించారు.ఆలయ ధర్మకర్తలు,సర్పంచ్ మహంతి వెంకటలక్ష్మి శివాజీ, మహంతి రమణవెంకటలక్ష్మి, ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తుపాకీ కలకలం?

ప్రజాశక్తి - ఆరిలోవ : ఆరిలోవ ప్రాంతంలో తుపాకీతో హల్‌చల్ చేస్తున్న ఓ యువకుడిని ఆదివారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. ఈ విషయాన్ని ఆరిలోవ పోలీసులు గోప్యంగా ఉంచారు. ఇదే విషయాన్ని ఆరిలోవ సిఐని వివరణ అడిగితే, పూర్తి వివరాలు ఇప్పుడు చెప్పలేమని, త్వరలో వెల్లడిస్తామన్నారు.

వైసిపి విస్తృత ప్రచారం

ప్రజాశక్తి -గోపాలపట్నం : 91వ వార్డు బుచ్చిరాజుపాలెం, గవర వీధి, రామాలయం దగ్గర నుంచి జివిఎంసి కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు ఆధ్వర్యంలో సోమవారం వైసిపి పశ్చిమ ఎమ్మెల్యే అభ్యర్థి ఆడారి ఆనంద్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి, రానున్న ఎన్నికల్లో వైసిపి మద్దతునివ్వాలని, ఫ్యాన్‌గుర్తుకు ఓటేసి తనను, విశాఖ ఎంపి అభ్యర్థి డాక్టర్ బొత్స ఝాన్సీలక్ష్మిని గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ గునిశెట్టి శ్రీనివాసరావు, 92 వ వార్డు అధ్యక్షులు గొర్లె అప్పలస్వామినాయుడు, గేదెల మురళీకృష్ణ పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్‌కు చర్యలు

జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

ప్రజాశక్తి-అనకాపల్లి

పోస్టల్ బ్యాలెట్ అండ్ హోం ఓటింగ్‌కు సంబంధించి పకడ్బందీగా ముందస్తు ఏర్పాట్లు చేయాలని జిల్లా అధికారులను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి ఆదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో ఎన్నికల ఏర్పాట్లపై నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిఇఓ సూచించిన ప్రకారం స్వీప్ కార్యక్రమాలు, పివో, ఏపివోల శిక్షణా తరగతులు, పత్రికలు, టీవీలలో వచ్చే వార్తలు, పోలింగ్‌కు ముందస్తు ఏర్పాట్లు, సిబ్బంది, అధికారుల నియామకాలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ తదితర కార్యకలాపాలు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సూచించారు. అంతకుముందు ముఖ్య ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారుల బాధ్యతలు, వారు నిర్వహించాల్సిన విధులను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా రాష్ట్ర సచివాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్‌లో వివరించారు. పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్‌కు సంబంధించి ఏప్రిల్ మే మాసాల్లో తేదీల వారీగా నిర్వహించాల్సిన కార్యక్రమాలను, ఎన్నికల విధులు నిర్వహించే ఉద్యోగులు, పోలీసులు ఇతర సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాలు కల్పించడం, అందుకు అవసరమైన ఫెసిలిటేషన్ సెంటర్ల ఏర్పాటు తదితర అంశాలను జిల్లా కలెక్టర్లకు ఆదేశాలిచ్చారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ బి.దయానిధి, ఎస్‌డిసి సుబ్బలక్ష్మి, డిఎస్‌ఓ కెవిఎల్ఎన్ మూర్తి, డిఎంహెచ్‌వో డాక్టర్ హేమంత్, సిపివో జి.రామారావు, మత్స్యశాఖ ఎడి ప్రసాదు, లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ, ఎన్నికల విభాగ పర్యవేక్షకులు డి.రామ్మూర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న కలెక్టర్, వివిధ శాఖల అధికారులు


ప్రచారంలో పాల్గొన్న పైలా ప్రసాదరావు

గ్రామాల్లో పైలా ప్రసాదరావు ప్రచారం

ప్రజాశక్తి-దేవరాపల్లి

మండలంలోని మారేపల్లి, తిమిరాం గ్రామాల్లో టిడిపి, జనసేన, బిజెపి కూటమి మాడుగుల అసెంబ్లీ అభ్యర్థి పైలా ప్రసాదరావు సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి రాబోయే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పోతల పాత్రునాయుడు, శరభాన సూర్యనారాయణ, చల్లా నానాజీ, బండారు రామారావు, కిల్లి గోవింద, కర్రి నాయుడు, గాలి రవికుమార్, గట్రెడ్డి కొండలరావు, కిమిడి నాగేశ్వరరావు, ఎంపీటీసీ రెడ్డి బలరాం, రాయపురెడ్డి కృష్ణ, గొర్రెపోటు రామ్మూర్తి నాయుడు, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మాడుగులలో కూటమి గెలుపు ఖాయం

మాడుగుల నియోజకవర్గంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి గెలుపు ఖాయమని కూటమి అభ్యర్థి పైలా ప్రసాదరావు అన్నారు. మండలంలోని మారేపల్లి గ్రామంలో సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. టిడిపి, జనసేన, బిజెపి ముఖ్య నేతలు సంఘీభావంతో ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నామన్నారు. ఈనెల 3న మాడుగుల నియోజకవర్గ కేంద్రానికి అనకాపల్లి ఎంపీ అభ్యర్థి సిఎం రమేష్ రానున్నట్లు తెలిపారు. 4న దేవరాపల్లి మండలంలోని నాగయ్యపేట గ్రామంలో జయహో బిసి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

వైసిపి అభ్యర్థి ధర్మశ్రీ ప్రచారం

ప్రజాశక్తి-చోడవరం

చోడవరం వైసిపి అభ్యర్థి కరణం ధర్మశ్రీ మంగళవారం చోడవరం పంచాయతీ అన్నవరం, పెద్ద బజారు తదితరచోట్ల ప్రచారం చేపట్టారు. ఇందులో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొన్నారు. ఇంటికి వెళ్లి వైసిపి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను తెలియజేసి, తమకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ ప్రచారంలో ధర్మశ్రీ సతీమణి విజయలక్ష్మి, ఎంపీటీసీలు, ఎంపీపీ, వార్డు సభ్యులు, అధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.


స్థానికులతో మాట్లాడుతున్న కరణం ధర్మశ్రీ

ఇంటి వద్దే పింఛన్లు ఇవ్వాలి


మాట్లాడుతున్న కొణతాల రామకృష్ణ

ప్రజాశక్తి-అనకాపల్లి

అవ్వ తాతలకు పాత పద్ధతిలో ఇంటి వద్దకే పింఛన్లు పంపిణీ చేయాలని టిడిపి, బిజెపి, జనసేన కూటమి అభ్యర్థి కొణతాల రామకృష్ణ డిమాండ్ చేశారు. రింగ్ రోడ్‌లోని జనసేన కార్యాలయంలో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వాలంటీర్లు లేకపోతే ఇతర ఉద్యోగులు, సచివాలయ సిబ్బందిని వినియోగించి పింఛన్లు ఇంటింటికి పంపిణీ చేయాలని కోరారు. పింఛన్ల పంపిణీ విధానంలో కూడా కక్ష సాధింపులకు పాల్పడడం సమంజసం కాదన్నారు. ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ మాట్లాడుతూ ప్రతి విషయాన్ని రాజకీయం చేయడం ప్రభుత్వానికి తగదన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, లోక్ సత్తా రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జి, బిజెపి జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు తదితరులు మాట్లాడారు.

కొణతాల మౌన దీక్ష

పింఛన్ల పంపిణీ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కక్షపూరిత వైఖరికి నిరసనగా కొణతాల రామకృష్ణ గంటపాటు మౌన దీక్ష నిర్వహించారు. రింగ్ రోడ్డు పార్టీ కార్యాలయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి మహాత్మా గాంధీకి నివాళులర్పించి, నోటికి నల్లరిబ్బన్ కట్టుకుని నిరసనలో కూర్చున్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు.

నవోదయకు వేగ స్టడీ సెంటర్ విద్యార్థుల అర్హత


దీక్షిత్,


సుస్మిత,


సాయి తేజ,


రిషన్

ప్రజాశక్తి-చోడవరం

స్థానిక వేగ స్టడీ సెంటర్లో శిక్షణ పొందిన పి.దీక్షిత్, ఎస్.సుస్మిత, జి.సాయి తేజ, డి.రిషన్ తదితర నలుగురు విద్యార్థులు నవోదయ ప్రవేశ పరీక్షల్లో అర్హత సాధించారు. తమ స్టడీ సెంటర్లో శిక్షణ పొంది నవోదయకు అర్హత సాధించడం పట్ల నిర్వాహకులు ఆనందం వ్యక్తం చేశారు.

పవర్ లిఫ్టింగ్ పోటీల్లో డిపిఎన్ విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి -కశింకోట

ఎన్‌టిఆర్ జిల్లా, జగ్గయ్యపేట చిల్లకల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మార్చి 30, 31 తేదీలలో జరిగిన 67వ రాష్ట్ర స్థాయి స్కూల్స్ గేమ్స్ ఫెడరేషన్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో కశింకోట డిపిఎన్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి కె.దిలీప్ ప్రతిభ కనబర్చాడు. అండర్ 17 కేటగిరీ బాలుర విభాగం (72 కేజీల)లో కాంస్య పతకం సాధించినట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఆర్‌వి.అప్పారావు తెలిపారు. ఈ మేరకు దిలీప్‌కు హెచ్ఎం, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వి.ప్రభాకరరావు, పాఠశాల విద్యా కమిటీ ఛైర్మన్ మేరీ సుజాత, ఉపాధ్యాయులు ఆచంట నాగేశ్వరరావు, రవి, రామారావు, కె.అప్పారావు, బి.అప్పారావు, సూర్యారావు, సునీత అభినందనలు తెలిపారు.


ప్రతిభ కనబర్చిన దిలీప్

గంజాయి కేసులో ఇద్దరు ముద్దాయిలకు

పదేళ్ల జైలు, రూ.లక్ష జరిమానా

ప్రజాశక్తి-అనకాపల్లి

గంజాయితో పట్టుబడ్డ కేసులో ఇద్దరు ముద్దాయిలకు ఒక్కొక్కరికి 10 సంవత్సరాల చొప్పున కారాగార శిక్ష, లక్ష రూపాయల చొప్పున జరిమానా విధిస్తూ అనకాపల్లి పదవ అదనపు జిల్లా జడ్జి సోమవారం తీర్పు చెప్పారు. దీనిపై ఎస్పీ మురళీకృష్ణ తెలియజేసిన వివరాలు ప్రకారం... 2015 ఏప్రిల్ 29వ తేదీన అనకాపల్లి బైపాస్ రోడ్డు వద్ద హైదరాబాద్‌కు గంజాయి తరలించేందుకు సిద్ధంగా ఉన్న రాజమండ్రి జాంపేటకు చెందిన బూడిద మహాలక్ష్మి ప్రసాద్, రాజమండ్రి కంబాల చెరువు ప్రాంతానికి చెందిన కుందాం హేమ శంకర్‌లను అనకాపల్లి పట్టణ ఎస్ఐ వెంకటేశ్వరరావు పట్టుకున్నారు. వారిని అదుపులోకి తీసుకొని వారి వద్ద రెండు లగేజీ బ్యాగులో ఉన్న రూ.45 వేలు విలువచేసే 30 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని, వారిపై కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో నేరం రుజువు కావడంతో బూడిద మహాలక్ష్మి ప్రసాద్, కుందాం హేమ శంకర్‌లకు జైలు శిక్ష జరిమానా విధిస్తూ జడ్జ్ ఎన్.శ్రీవిద్య తీర్పు చెప్పారు. కేసులో ప్రభుత్వం తరపున వాదించిన లాయర్ వడ్డాది వెంకట్రావును, పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

5న సాంబమూర్తి ఆలయ వార్షికోత్సవం

ప్రజాశక్తి- మునగపాక

స్థానిక సాంబమూర్తి దేవస్థానం 4వ వార్షికోత్సవం ఈనెల 5న నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు దేవస్థాన అధ్యక్షులు బూడిద శ్రీనివాసరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 3న స్వామి వారి కళ్యాణరాట మహోత్సవం, 5న ఉదయం 5 గంటల నుండి స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు, అదే రోజు సాయంత్రం 6 గంటలకు స్వామివారి ఉత్సవ విగ్రహాలు ఊరేగింపు, 8 గంటలకు కళ్యాణం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి తీర్థ, ప్రసాదాలు స్వీకరించాలని కోరారు.

నేడు ఆత్మీయ సమావేశం

ప్రజాశక్తి-చోడవరం

జనసేన, టిడిపి, బిజెపి ఆధ్వర్యంలో రావికమతం వద్ద మంగళవారం ఆత్మీయ సమావేశం నిర్వహిస్తున్నామని టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్ బత్తుల తాతయ్య బాబు, గోవాడ సుగర్స్ మాజీ ఛైర్మన్ జి.మల్లు నాయుడు, బిజెపి అధికార ప్రతినిధి ఈర్లే శ్రీరామ్మూర్తి తెలిపారు. సోమవారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ ఈ సమావేశానికి బిజెపి ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్ హాజరవుతారన్నారు. సమావేశంలో ఆయా పార్టీల నాయకులు బొడ్డేటి నాగ గంగాధర్, జి.వెంకట సత్యనారాయణ, మూలనాయుడు, సాయిరాం, నాగరాజు, నాయుడు పాల్గొన్నారు.

ఉత్తమ విద్యను అందించడమే లక్ష్యం

ప్రజాశక్తి-అనకాపల్లి

విద్యార్థులకు ఉత్తమ విద్యను అందించడమే లక్ష్యంగా అనకాపల్లిలో రెఫ్లకాన్ విద్యాసంస్థను ప్రారంభించామని ఆ సంస్థ డైరెక్టర్లు దొడ్డి శివ నాయుడు, డిపిఎన్ రామకృష్ణ తెలిపారు. స్థానిక రింగ్ రోడ్డులోని రెఫ్లికాన్ విద్యాసంస్థ వార్షికోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో విద్యార్థులకు మంచి ప్రతిభ ఉన్నప్పటికీ ఐఐటి, నీట్, ఎంసెట్ వంటి వాటిలో కార్పొరేట్ విద్యాసంస్థలతో పోటీపడ లేకపోతున్నారని పలువురు విద్యావేత్తల అభిప్రాయాన్ని దృష్టిలో పెట్టుకొని తమ సంస్థను స్థాపించామని చెప్పారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో విద్యార్థులు ఏ అంశాలలో వెనుకబడి ఉన్నారో గుర్తించి వారు ఉన్నత విద్యా సంస్థలలో ఎంపిక అయ్యేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఒత్తిడి కాని విద్యాభ్యాసాన్ని అనుసరిస్తున్నామని, ఆధునిక విద్యావిద్యాబోధన అవలంబిస్తున్నామని పేర్కొన్నారు. తమ సంస్థ ప్రారంభించిన తొలి సంవత్సరంలోనే మంచి ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నామన్నారు. త్వరలో మరిన్ని కోర్సులు ప్రారంభిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో లెక్చరర్లు ఎస్ రాంబాబు, కాళ్ళ పవన్ సుబ్రహ్మణ్యం, ఎం కృష్ణారావు, అనూష, వర్షిత తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న రెఫ్లకాన్ విద్యా సంస్థల ప్రతినిధులు



సమావేశంలో పాల్గొన్న రచయితలు, దర్శకులు, కళాకారులు

కళలను బతికించడమే లక్ష్యం

ప్రజాశక్తి- మునగపాక

అంతరించిపోతున్న కళలను బతికించుకోవటమే కళాకారుల అంతిమ లక్ష్యమని, ఆ దిశగానే మొదటి అడుగు వేస్తున్నామని సాంఘిక నాటకాల రచయిత, నటుడు, పబ్లిషర్ నివాస్ వాల్మీకి (పిడుగురాళ్ల) పేర్కొన్నారు. అంతరించిపోతున్న సాంఘిక నాటిక, నాటకాల పరిస్థితిపై మండల కేంద్రం మునగపాకలో ఆదివారం రాత్రి రచయితలు, దర్శకులు, నటులు ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా నివాస్ వాల్మీకి మాట్లాడుతూ ఉత్తరాంధ్ర జిల్లాలోని మట్టిలోని మాణిక్యాలను వెలికితీసేందుకు, నూతన రచయితలను ప్రోత్సహించేందుకు, వారి రచనలను పబ్లిష్ చేసే దిశగా చర్యలు చేపట్టామని తెలిపారు. కళాకారులకు వివిధ రచయితల నాటకాల పుస్తకాలను అందుబాటులో తెచ్చేందుకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు వంద స్టాకు పాయింట్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. సాంఘిక నాటకాలకు సంబంధించి మహిళా కళాకారుల కొరత వంటి పలు సమస్యలు ఉన్నాయని చెప్పారు. కళాకారుల సమస్యల పరిష్కారానికి ఒక వేదిక తయారు చేసుకుని ఐక్యంగా కృషి చేద్దామన్నారు. రచయిత, నటుడు దాడి జగన్నాథరావు నేతృత్వంలో జరిపిన ఈ సమావేశంలో ప్రముఖ సాంఘిక నాటక రచయిత విల్లూరి జగ్గ అప్పారావు, ప్రముఖ దర్శకులు కొప్పిశెట్టి సత్యశ్రీనివాసరావు, నటులు ముత్తా గోవిందరావు, నాగం వాసు, గొల్లవిల్లి చందు, బలిరెడ్డి శంకర్, చైతన్య వాల్మీకి, కె సంతోష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

ప్రజాశక్తి- సబ్బవరం



మండలంలోని గ్రామాల్లో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని స్థానిక సిఐ పిన్నింటి రమణ అన్నారు. సోమవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ దొంగతనాలు జరిగే అవకాశాలు ఉన్నందున వేసవికాలం దృష్ట్యా గ్రామాల్లో ప్రజలు ఆరుబయట పడుకోకూడదని, ఇళ్లకు తాళాలు వేసి జాగ్రత్తవహించాలని సూచించారు. ఇతర ఊళ్లకు వెళ్లినప్పుడు తమ విలువైన వస్తువులు, డబ్బులు బ్యాంకు లాకర్లలో ఉంచుకోవాలన్నారు. సైబర్ నేరాలు పెచ్చుమీరిపోతున్నాయని, ఎవరైనా మొబైల్ నెంబర్‌ని ఆధార్ అనుసంధానం అని చెప్పి, అకౌంట్ నెంబర్ అడిగితే ఇవ్వరాదని సూచించారు. పరిమితికి మించిన వేగంతో బైకులు నడపరాదని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని ఆదేశించారు.

కార్యకర్తలతో బూడి, ధర్మశ్రీ సమావేశం

ప్రజాశక్తి- బుచ్చయ్యపేట

మండలంలోని చిన్నప్పనపాలెం వద్ద బుచ్చయ్యపేట మండలానికి చెందిన వైసిపి కార్యకర్తలతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఇందులో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి, అనకాపల్లి పార్లమెంట్ వైసిపి అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని సూచించారు. ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించడానికి కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలన్నారు. కార్యక్రమంలో వివిధ గ్రామాలకు చెందిన వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైసిపి ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు

ఎన్నికల వ్యయాన్ని ఎప్పటికప్పుడు తెలియజేయాలి

రాజకీయ పార్టీలకు సూచించిన జిల్లా ఎన్నికల అధికారి రవి పట్టన్‌శెట్టి

ప్రజాశక్తి- అనకాపల్లి

సార్వత్రిక ఎన్నికలలో పాల్గొంటున్న పార్టీలు, అభ్యర్థులు తమ ఖర్చును ఎప్పటికప్పుడు రిటర్నింగ్ అధికారికి తెలపాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు రవి పట్టన్ శెట్టి చెప్పారు. సోమవారం కలెక్టరు కార్యాలయంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాప్రాతినిధ్య చట్టం 1951 సెక్షన్ 77 ప్రకారం పార్లమెంటు స్థానానికి పోటీచేసే అభ్యర్థి రూ.95 లక్షలు, అసెంబ్లీకి పోటీచేసే అభ్యర్థి రూ.40 లక్షల వరకు మాత్రమే ఖర్చు చేయవలసి వుంటుందన్నారు. నామినేషన్ తేదీ నుండి ఫలితాలు వెల్లడించే రోజు వరకు అయిన ఖర్చు మొత్తాన్ని ప్రత్యేక అక్కౌంట్ నిర్వహించి రిటర్నింగ్ అధికారి లేదా వ్యయపరిశీలకులకు రోజువారీ నివేదిక అందించాలని సూచించారు. లేనట్లయితే సెక్షన్ 10 (ఎ) ప్రకారం వారి అభ్యర్థిత్వం కోల్పోవలసి వస్తుందన్నారు. ఖర్చును వాటికి సంబంధించిన రిజిష్టర్లలో తప్పని సరిగా నమోదు చేయాలన్నారు. మద్యం, ధనం, ఓటర్లను ప్రలోభపెట్టే ఏవిధమైన వస్తువుల పంపిణీ చట్టవ్యతిరేకమని స్పష్టం చేశారు. వ్యయ పరిశీలన అధికారి, సహకార శాఖ అకౌంట్స్ అధికారి గోవిందరాజులు ఎన్నికల ఖర్చు, రిజిష్టర్ల నిర్వహణ మొదలైన విషయాలపై క్షుణ్ణంగా వివరించారు. పోస్టల్ బ్యాలట్ నోడల్ అధికారి కె.ఎస్.కుమార్ మాట్లాడుతూ వివిధ రకాల పోస్టల్, హెూమ్ ఓటింగ్‌ల గూర్చి తెలియజేశారు. 85 సంవత్సరాలు వయసు పైబడి అనారోగ్యంతో వున్నవారికి, 40 శాతం కన్నా ఎక్కువ అంగవైకల్యం కలిగిన వారికి ముందుగా వారి అభ్యర్థన మేరకు పోలింగ్ అధికారి వారి ఇంటి వద్దకు వెళ్లి ఓటు వేయించుకుంటారని చెప్పారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ సత్యనారాయణ, పశుసంవర్ధకశాఖ ఎడి ప్రసాదరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు డి.రామ్మూర్తి, వివిధ పార్టీల ప్రతినిధులు డి.సంతోష్ (కాంగ్రెస్), అల్లు రాజు (సిపియం), బొలిశెట్టి శ్రీనివాసరావు (టిడిపి), జి.చిన్నారావు (బిఎస్‌పి), పి.నాగేశ్వరరావు (బిజెపి), కె.హరనాథబాబు (ఆమ్‌ఆద్మీ) తదితరులు పాల్గొన్నారు.



రాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రవి పట్టన్‌శెట్టి

వైసిపి మంత్రులు, ఎమ్మెల్యేలకే లబ్ధి

ప్రజాశక్తి-అనకాపల్లి

ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో వైసిపి మంత్రులు, ఎమ్మెల్యేలు మాత్రమే లబ్ధి పొందారని, వారే అభివృద్ధి చెందారని టిడిపి, బిజెపి, జనసేన పార్టీల కూటమి అభ్యర్థి కొణతాల రామకృష్ణ ఆరోపించారు. పట్టణంలోని 81వ వార్డు అగ్గురిచెట్టు ప్రాంతంలో సోమవారం మూడు పార్టీల శ్రేణులతో కాఫీ విత్ కేడర్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ, మళ్ల సురేంద్ర, సీఎం రమేష్ తనయుడు రీత్విక్, మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కశింకోట మండలం ఏనుగుతునిలో ప్రచారం చేస్తున్న టిడిపి నేతలు

టిడిపి కార్యాలయానికి సిఎం.రమేష్

అనకాపల్లి పార్లమెంట్ కూటమి అభ్యర్థి సీఎం రమేష్ స్థానిక టిడిపి పార్లమెంట్ కార్యాలయానికి సోమవారం విచ్చేశారు. అనంతరం టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ద నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మాదంశెట్టి చిన్నతల్లి టిడిపి నాయకులు నారాయణరావు, మాదంశెట్టి నీలబాబు, కుప్పిలి జగన్మోహన్, బోడి వెంకట్రావు, బొడ్డేడ మురళి, మల్ల గణేష్ పాల్గొన్నారు.

గ్రామాల్లో ప్రచారం

కశింకోట : మండలంలోని ఏనుగుతుని గ్రామంలో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ సోమవారం తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి గొంతిన శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఉగ్గిని రమణమూర్తి, జనసేన మండల అధ్యక్షులు బుద్ధిరెడ్డి చిన్న ఆధ్వర్యాన ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు నిమ్మదాల సన్యాసినాయుడు, పెంటకోట రాము, వేగి గోపికృష్ణ, సిద్ధిరెడ్డి శ్రీనివాసరావు, గొంతిని చిరంజీవి, అందే సన్యాసిరావు, కలిగేట్ల సింహాద్రి, కర్రి దుర్గునాయుడు, నైనంశెట్టి రమణారావు, ఉల్లింగల రమేష్, జెర్రిపోతుల నూకునాయుడు, మజ్జి ప్రకాష్, అందే రమణ పాల్గొన్నారు.



సుందరపు సమక్షంలో జనసేనలో చేరిన దృశ్యం

జనసేనలో పలువురు చేరిక

ప్రజాశక్తి-మునగపాక : మండలంలోని పాటిపల్లి, ఉమ్మలాడ గ్రామాలకు చెందిన పలువురు సోమవారం జనసేన పార్టీలో చేరారు. వారికి అచ్యుతాపురం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయ్ కుమార్ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం విజయ్ కుమార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో జనసేన పార్టీకి రోజు రోజుకూ ఆదరణ పెరుగుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఎలమంచిలి నియోజకవర్గం నుంచి భారీ మెజార్టీతో శాసనసభ్యులుగా ఎన్నికవుతానని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జనసేన మునగపాక మండల అధ్యక్షులు టెక్కలి పరశురాం, ఏవి సత్యనారాయణ, కాళ్ల చంద్రమోహన్, మొల్లేటి ఆనంద్, పీవీఎస్ఎన్ మూర్తి, పాల్గొన్నారు.

నిర్మాణ రంగ కార్మికులకు న్యాయం చేసేవారికే ఓటు

ప్రజాశక్తి- అనకాపల్లి : ఎపి భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును పునరుద్ధరించే అంశాన్ని తమ ఎన్నికల మేనిఫెస్టోల్లో పెట్టి కార్మికులకు ఎవరైతే న్యాయం చేస్తారో వారికే వచ్చే ఎన్నికల్లో ఓటు వేస్తామని ఏపీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోన లక్ష్మణ స్పష్టం చేశారు. మండలంలోని మూలపేట గ్రామంలో సోమవారం జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ బోర్డుకు తుట్లు పొడిచిందన్నారు. అనేక రాష్ట్రాల్లో ప్రమాదాలు జరిగి గాయపడే కార్మికులకు రూ.15 వేలు అనుపత్రి ఖర్చులు ఇస్తున్నారని, కార్మికుల పిల్లలకు ఎల్‌కేజీ నుండి పీజీ వరకు ఒక్కో క్లాస్‌కు రూ.1000 చొప్పున రూ.50వేలు వరకు స్కాలర్ షిప్ అందిస్తున్నారని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ భవన కార్మికుల నోట్లో దుమ్ముకొట్టి వారి సంక్షేమ బోర్డు నుండి వేలకోట్లు రూపాయలు నవరత్నాలకు మళ్లించడం దుర్మార్గమన్నారు. ఇటువంటి కార్మిక వ్యతిరేక, అసమర్థ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిహెచ్.అప్పలరాజు, మారేడపూడి సత్యనారాయణ, చిన్ని సత్తిబాబు, గణేష్, గుమ్మాల నాగేశ్వరరావు, ఆదినారాయణ, పల్ల నర్సింగరావు, తోట సత్తిబాబు, అర్జున్, రాముునాయుడు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కోన లక్ష్మణ్

7న యోగా ఉపాధ్యాయ శిక్షణ తరగతులు ప్రారంభం



యోగా శిక్షణలో పాల్గొన్న అభ్యాసకులు

ప్రజాశక్తి-అనకాపల్లి

భారత స్వాభిమాన ట్రస్ట్, పతంజలి యోగ సమితి, జార్జ్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నెల రోజులపాటు నిర్వహించే యోగ ఉపాధ్యాయ శిక్షణ తరగతులు ఈనెల 7న ప్రారంభం కానున్నాయని సమితి అధ్యక్షులు భీశెట్టి దొరమ్మ నాయుడు తెలిపారు. జార్జ్ క్లబ్లో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అందర్నీ ఆరోగ్యవంతులుగా తీర్చి ఉద్దేశంతో జిల్లాల వారీగా మరిన్ని యోగ సెంటర్లను ఏర్పాటు చేసేందుకు ఈ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని చెప్పారు. మహిళలకు ప్రత్యేక శిక్షణ ఉంటాయని, పదో తరగతి పూర్తి చేసుకుని 18 నుండి 35 సంవత్సరాల మధ్య వయస్సు గల యువతీ యువకులకు అవకాశం ఉంటుందన్నారు. శిక్షణ పొందు సాధకులకు కేవలం నామమాత్రపు రిజిస్ట్రేషన్ ఫీజుతో ధ్రువపత్రాలు ఇస్తామన్నారు. ఆసక్తి ఉన్న యువతీ యువకులు ప్రారంభ కార్యక్రమానికి ముందుగానే రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేసుకోవాలని సూచించారు.

నూతన కమిటీ ఏర్పాటు

ఈ సందర్భంగా నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ముఖ్య సలహాదారునిగా పెంటకోట సుబ్రహ్మణ్యం, గౌరవ అధ్యక్షులు బిఎస్ఎంకె జోగి నాయుడు, జిల్లా అధ్యక్షునిగా భీశెట్టి దొరమ్మ నాయుడు, ఉపాధ్యక్షులుగా విల్లూరి శ్రీనివాసరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీగా భీమరశెట్టి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శిగా జి.మంగయ్య, కోశాధికారులుగా కొణతాల శివాజీ, కెవివి సత్యనారాయణ, పతంజలి యోగ సమితి అధ్యక్షులుగా కాండ్రేగుల చిన్న, యువభారత్ అధ్యక్షునిగా పి.సతీష్, మహిళా పతంజలి అధ్యక్షురాలుగా కాండ్రేగుల ఆదిలక్ష్మి, కిసాన్ ప్రతిభ అధ్యక్షులుగా పి సత్యనారాయణ ఎన్నికయ్యారు.

నిధులు మంజూరైనా... ముందుకు సాగని పనులు

▶▶ అవస్థలు పడుతున్న వాహనదారులు ▶▶ పలుమార్లు ప్రమాదాలు ▶▶ ఇదీ బిఎన్ రోడ్డు దుస్థితి

ప్రజాశక్తి- కొత్తకోట

నర్సీపట్నం నుంచి కొత్తకోట మీదుగా చోడవరం వెళ్లే బిఎన్ రహదారిలో ప్రయాణం నరకయాతనగా మారింది. గత మూడేళ్లుగా ఈ రహదారిలో ప్రయాణం చేయాలంటే వాహనదారులు బెంబేలెత్తి పోతున్నారు.



గోతులమయంగా ఉన్న బిఎన్ రోడ్డు

చోడవరం నియోజకవర్గంలో రోలుగుంట మండలం ఎలంకాయలపాలెం నుంచి రావికమతం మండలం, బుచ్చయ్య పేట మండలాలను కలుపుకొని సుమారు 40 కిలోమీటర్లు నిడివి కలిగిన ఈ రహదారిలో నిత్యం వందల కొలది వాహనాలలో ప్రయాణికులు ప్రయాణిస్తూ ఉంటారు. రెండేళ్ల కిందట చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ సుమారు రూ.110 కోట్ల ఎన్‌డిపి నిధులు మంజూరు చేయించారు. నర్సీపట్నం మండలం పెద్ద బొడ్డేపల్లి నుంచి చోడవరం మండలం గంధవరం వరకూ రహదారి నిర్మాణం చేపట్టేందుకు ఒంగోలు చెందిన ఎస్ఆర్ కన్స్ట్రక్షన్‌కు కాంట్రాక్టు పనులు అప్పగించారు. బొడ్డేపల్లి నుంచి టి.అర్జాపురం వరకూ నర్సీపట్నం ఆర్అండ్‌బి సెక్షన్ కాగా టి. అర్జాపురం నుంచి వడ్డాది వరకూ మాడుగుల ఆర్ అండ్ బి సెక్షన్‌కు చెంది రెండు విభాగాలుగా ఉంది.

వడ్డాది నుంచి రహదారి పనులు చేపట్టిన కాంట్రాక్టర్ తొలి నుంచి నిర్లక్ష్య ధోరణితో పనులు చేస్తూ వచ్చారు. రావికమతం- వడ్డాది మధ్య రహదారిలో అక్కడక్కడ గోతులకు మరమ్మత్తులు చేశారు. అలాగే టి. అర్జాపురం నుంచి పి.పొన్నవోలు కాలనీ వరకూ సుమారు రెండున్నర కిలోమీటర్ల మేర రహదారిని నిర్మాణం చేసి మిగతా రహదారి పనులు వదిలేసారు. దీంతో ఈ రహదారి మరింతగా శిధిలావస్థకు చేరి అడుగుకోగొయ్యిగా మారింది. కొత్తకోట, మేడివాడ, గర్నికం గ్రామాలలో సైతం రహదారి పూర్తిగా ధ్వంసమై తారు రోడ్డు కనపడని దుస్థితి ఏర్పడింది. ఈ రహదారి నిర్మాణంలో తొలి నుంచి రాజకీయాలు చోటు చేసుకోవడంతో రహదారి నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడగానే ఉన్నాయి.


రహదారి నిర్మాణ కాంట్రాక్టర్ టిడిపి సానుభూతి పరుడు కావడంతో వైసిపి ప్రభుత్వానికి చెడు పేరు తేవాలన్న దురుద్దేశంతో నిర్మాణ పనుల్లో నిర్లక్ష్యం వహించాడని ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆరోపిస్తుండగా కాంట్రాక్టర్కు సక్రమంగా బిల్లులు చెల్లించకపోవడంతో రహదారి నిర్మాణ పనులు రెండేళ్లుగా కొనసాగు తున్నాయని టిడిపి నాయకులు ఆరోపణలు చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ రహదారి పూర్తిగా మరమ్మత్తుల గురి కావడంతో పలువురు వాహనదారులు ప్రమాదాలు గురైన సంఘటనలు ఉన్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి రహదారి పనులు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.



ఆలయం వద్ద రామానాయుడు

ఆలయానికి రూ.20 వేల ఆర్థిక సాయం

ప్రజాశక్తి-మాడుగుల: మండలంలోని పోతనపూడి గ్రామంలో పైడితల్లమ్మ ఆలయానికి మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు రూ.20 వేల ఆర్థిక సాయం అందించారు. నూతనంగా నిర్మించిన పైడితల్లమ్మ అమ్మవారి ఆలయాన్ని సోమవారం రామానాయుడు దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోరుకొండ సాంబామూర్తి, మడగల వెంకటరమణ, మాజీ సర్పంచ్ రాము, స్కూల్ చైర్మన్ చిన్ని, వీరవల్లి పాచిల రమణ, నాగేష్, యూనిట్ ఇంచార్జి సూరిబాబు, జగదీష్, ముకుందపురం మాలిబాబు, శ్రీను పాల్గొన్నారు.



వైసిపిలో చేరిన నేతలు

వైసిపిలో పలువురు చేరిక

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని కొంకసింగి గ్రామానికి చెందిన ఎనిమిది మంది టిడిపి కార్యకర్తలు వైసిపిలో చేరారు. ఈ సందర్భంగా నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ వైసిపి కండువాలు వేసి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, వైసిపి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి సుర్ల గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులతో కరస్పాండెంట్

నవోదయలో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - చీడికాడ: నవోదయ ప్రవేశ పరీక్షల్లో స్థానిక అక్షర శ్రీ విద్యానికేతన్ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ బి.మధు మాట్లాడుతూ, జనవరి 20న జరిగిన నవోదయ ప్రవేశ పరీక్షల్లో అక్షర శ్రీ విద్యానికేతన్ విద్యార్థులు బండారు జశ్వంత్, బొబ్బిలి జానేశ్వర్‌లు పరీక్షల్లో అర్హత పొంది వీరు కొమ్మాదిలోని నవోదయ పాఠశాలలో ప్రవేశానికి అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థులను ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు అభినందించారు.

జెసిబి, ట్రాక్టర్లు సీజ్

ప్రజాశక్తి -నక్కపల్లి: మండలంలోని అమలాపురం పంచాయతీ శివారు మూలపర్ర ప్రాంతంలో అక్రమ గ్రావెల్ తవ్వకాలకు సంబంధించి ఏపీఐఐసీ డిప్యూటీ జోనల్ మేనేజర్ శ్రీనుబాబు పై జరిగిన దాడిపై ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నామని, ఇందుకు సంబంధించి జెసిబి 2, ట్రాక్టర్లు సీజ్ చేసినట్లు సిఐ విజయ్ కుమార్ సోమవారం తెలిపారు. వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ కోసం ఏపీఐఐసీ సేకరించిన భూములలో మూలపర్ర ప్రాంతంలో అక్రమ గ్రావెల్ తవ్వకాలు జరుగుతున్నాయన్న సమాచారం అందడంతో ఆదివారం సాయంత్రం ఏపీఐఐసీ డీజీఎం శ్రీనుబాబు పరిశీలించారు. గ్రావెల్ తవ్వకాలు జరుగుతుండగా అడ్డుకున్నారు. అక్రమంగా గ్రావెల్ తవ్వకాలు ఎందుకు జరుపుతున్నారని వారిని ప్రశ్నించగా, అక్కడున్న పుణ్యమంతుల సంజీవి, పిక్కి బుజ్జి అలియాస్ కోదండం, మసబాల గణేష్, రావి రాజు, యలమంచిలి దుర్గా ప్రసాద్ లు తనపై కోపోద్రోక్తులై నువ్వెవడివి మమ్మల్ని అడగడానికంటూ దాడి చేశారని డిజిఎం శ్రీనుబాబు ఆదివారం రాత్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం ఉదయం సిఐ విజయ్ కుమార్ మూలపర్ర ప్రాంతానికి వెళ్లి గ్రావెల్ తవ్వకాలను పరిశీలించారు. డిజిఎం శ్రీనుబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సిఐ వెల్లడించారు.



స్వాధీనం చేసుకున్న జెసిబి



నినాదాలు చేస్తున్న సిపిఎం నేతలు

తాగునీటి సమస్యపై సిపిఎం నిరసన

ప్రజాశక్తి-అరకులోయరూరల్: మండలంలోని మాదల పంచాయతీ మారుమూల దాబుగుడ గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం మహిళలు, సిపిఎం నాయకులు కుళాయి వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకుడు కుమిడి రమేష్ మాట్లాడుతూ, గ్రామంలో సుమారు 50 కుటుంబాలు నివసిస్తున్నాయని, కనీసం తాగు నీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఎన్నిసార్లు అధికారులకు, ప్రజాప్రతినిధులకు విన్నవించినా పట్టించుకునే పరిస్థితి లేదని విమర్శించారు. తాగునీరు లేక బురద నీటిని తాగవలసిన పరిస్థితి నెలకొందని, దీంతో అనారోగ్యం పాలవుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు, ఎమ్మెల్యేలు, ఎంపిలు మారినా గ్రామంలో తాగునీటి సమస్యలపై ఎవ్వరు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఎం బలపరిచిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపిస్తేనే గ్రామంలో తాగునీరు, వివిధ సమస్యలపై పోరాడి సాధిస్తామన్నారు. బిజెపి, వైసిపి, టిడిపి, జనసేన పార్టీలు గిరిజన హక్కులు చట్టాలు నిర్వీర్యం చేశాయని, ఇలాంటి పార్టీలను ఈ ఎన్నికల్లో ఓడించాలని కోరారు. ప్రజా సమస్యలు, గిరిజన హక్కులు, చట్టాలను కాపాడే సిపిఎం అభ్యర్థులకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించి చట్టసభలకు పంపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మాదల గ్రామ పంచాయతీ సిపిఎం కార్యదర్శి కొర్ర అప్పన్న, సిరగం ప్రసాద్, సిరగం సొన్ను, సిరగం కొములు, పాంగి రాము, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

అయ్యన్నకు ముడుపులు

-అందుకే అనకాపల్లి ఎంపీ టికెట్‌ను కడప నేతకు ఇచ్చారు

-ఎమ్మెల్యే ఉమాశంకర్ గణేష్

ప్రజాశక్తి-గొలుగొండ: అనకాపల్లి ఎంపీ టికెట్ ఇతర ప్రాంతం వారికి ఇస్తే మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు ఎందుకు ఒప్పుకున్నారని, ఇప్పుడు ముడుపులు తీసుకొని వంగి వంగి దండాలు పెడుతున్నారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ ఆరోపించారు. సోమవారం గొలుగొండ మండలం కృష్ణదేవిపేటలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. 40 ఇయర్స్ ఇండస్ట్రీ అని చెప్పుకునే అయ్యన్నపాత్రుడు అనకాపల్లి ఎంపీ సీటు తన కొడుక్కే ఇవ్వాలని, ఇతర ప్రాంతం వారికి ఇవ్వకూడదని బహిరంగ సభలో చెప్పారన్నారు. అలాంటి అయ్యన్నపాత్రుడు కడప నుంచి వచ్చిన వారికి ఎంపీ టికెట్ ఇస్తే ఎలా ఒప్పుకున్నారని, కేవలం కోట్లాది రూపాయలు ముడుపులు తీసుకొని అయ్యన్న పాత్రుడు వంగి వంగి దండాలు పెడు తున్నారని దుయ్య బట్టారు. అయ్యన్న పాత్రుడు, ఆయన కొడుకులు ప్యాకేజీ స్టార్స్ అని ఎద్దేవా చేశారు. అయ్యన్నపాత్రుడు అప్పట్లో రూ.10 లక్షలతో దండి నూకాలమ్మ ఆలయాన్ని కట్టారని, తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.40లక్షలు నిధులు తెచ్చి గుడి నిర్మాణాన్ని పూర్తి చేశామని చెప్పారు. రూ.128 కోట్లతో టిడ్కో గృహాలు 2018 మంజూరైతే 15 నెలల్లో పూర్తి కావాల్సి ఉన్నా టీడీపీ హయాంలో పూర్తి చేయలేదన్నారు. టీడీపీ హయాంలో కేవలం 35 కోట్లతోనే పని చేయించారన్నారు. జగన్ ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.93 కోట్లతో పూర్తి చేశామన్నారు. టిడ్కో గృహాల కాంట్రాక్టర్లను బెదిరించి రూ.10కోట్లతో ఇల్లు కట్టారని ఆరోపించారు. వెంకటేశ్వరస్వామి గుడి నుండి పెదబొడ్డేపల్లి వరకు టీడీపీ హయాంలో రూ.3 కోట్ల మంజూరు చేసినట్లు శిలాఫలకం ఉందని కానీ రోడ్డు వేయలేదన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.6కోట్లతో ఈ రోడ్డును పూర్తి చేశామన్నారు. పెద్దచెరువు వద్ద ట్యాంక్ బండ్ ఏర్పాటు చేస్తామని రూ.6కోట్లతో శంకుస్థాపన చేశారని, దాన్ని కూడా పూర్తి చేయలేదన్నారు. గ్రాఫిక్ చేసి ప్రజలను మభ్యపెట్టి రూ.6కోట్లు జేబులో వేసుకున్నారన్నారు.ప్రజల వద్ద సానుభూతి పొందాలనే ఉద్దేశ్యంతో ఇదే ఆయనకు చివరి ఎన్నికలంటూ అయ్యన్నపాత్రుడు మభ్య పెడుతున్నారన్నారు. మరో రెండు నెలల్లో అయ్యన్న పాత్రుడు కుటుంబ సభ్యులు అల్లిపుడి వెళ్లిపోవడం కాయమన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ కమిటీ చైర్మన్ చిటికెల భాస్కర్ నాయుడు, జెడ్పిటిసి గిరిబాబు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎమ్మెల్యే గణేష్



గాలిస్తున్న మత్స్యకారులు (ఇన్‌సెట్‌లో అప్పారావు ఫైల్‌ఫొటో)

తాండవలో బోటు బోల్తా

- మత్స్యకారుడు గల్లంతు

-ముమ్మరంగా గాలింపు

ప్రజాశక్తి-గొలుగొండ:తాండవ జలాశయంలో బోటు మునిగి మత్స్యకారుడు గల్లంతయ్యాడు. మండలంలోని పొగచెట్లపాలెం గ్రామానికి చెందిన జెన్ని పోతురాజు, గరగల అప్పారావులు కలిసి ఆదివారం రాత్రి చేపల వేటకై తాండవ జలాశయంలోకి వెళ్లారు. తాండవ జలాశయం మధ్యలోకి వెళ్లిన సమయంలో బోటులోకి నీరు చేరడాన్ని వీరిరువురి గమనించారు. బోటు మునిగిపోతుండగా గ్రహించిన ఇరువురు నీటిలోకి దూకారు. నీటిలో దూకిన జెన్నీ పోతురాజు కొంత దూరం ఈతకొట్టగా గరగల అప్పారావు నీటిలో మునిగి పోతుండగా పోతురాజు పెద్దగా కేకలు వేశాడు. వేట కొనసాగిస్తున్న కొంత మంది తమ బోట్ల సాయంతో సంఘటన స్థలానికి చేరుకుని పోతురాజును రక్షించారు. అప్పారావు ఆచూకి తెలియకపోవడంతో వీరంతా ఒడ్డుకు చేరారు. ఈ సంఘటనలో పోతురాజు ప్రాణాలతో బయటపడగా గరగల అప్పారావు ఆచూకి లభ్యం కాలేదు. నర్సీపట్నం రూరల్ సిఐ హరి, గొలుగొండ ఎస్సై కృష్ణారావు, కృష్ణదేవిపేట ఎస్సై ఉపేంద్ర నేతృత్వంలో సోమవారం గాలించినా అప్పారావు ఆచూకి తెలియరాలేదు. గల్లంతైన అప్పారావుకు భార్య రామలక్ష్మీతో పాటు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారు.

ఈ విషయం తెలుసుకున్న నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ సోమవారం పొగచెట్లపాలెం గ్రామాన్ని సందర్శించారు. అప్పారావు భార్య, పిల్లలను, తల్లిదండ్రులను ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట గొలుగొండ జెడ్పీటీసీ సుర్ల గిరిబాబు, ఎంపిపి గజ్జలపు మణికుమరి, పార్టీ అధ్యక్షులు లెక్కల సత్యనారాయణ, సచివాలయ కన్వీనర్ల సంఘ కన్వీనర్ ఫణి శాంతారామ్, చోద్యం సొసైటీ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు, తాండవ నీటి సంఘం అధ్యక్షులు రమణ ఉన్నారు.



చలివేంద్రాన్ని ఏర్పాటు చేసిన నాయకులు

సిఐటియు ఆధ్వర్యాన చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి -కలెక్టరేట్: నగరంలోని సింగ్ హొటల్ జంక్షన్ లో భవన నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) ఆధ్వర్యంలో సిమ్మ నాయుడు అధ్యక్షతన సోమవారం చలివేంద్రం ప్రారంభించారు. మరో కార్మికుడు అప్పన్న వాటర్ క్యాన్ షీలు ఓపెన్ చేసి ప్రారంభించారు.భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు కె. నరసింగరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ, ప్రతి ఏటా సింగ్ హొటల్ జంక లో భవన నిర్మాణ కార్మికుల చలివేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నారన్నారు. .సంఘం అధ్యక్షులు సిమ్మ నాయుడు మాట్లాడుతూ, ఈ చలివేంద్రం మే 20 వరకు కొనసాగుతుందని, ఆ తరువాత మజ్జిగ కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకుల లక్ష్మణరావు, మహిళా నాయకులు పార్వతి, రామలక్ష్మి, సిఐటియు జగదాంబ జోన్ నాయకులు చంద్రమౌళి పాల్గొన్నారు.

'స్థలాన్ని మాకే కేటాయించాలి'

ప్రజాశక్తి-హుకుంపేట:మండల కేంద్రంలో వెలుగు కార్యాలయానికి ఇచ్చిన స్థలాన్ని తమకు ఇప్పించాలని వెలుగు సిబ్బంది సోమవారం కోరారు. గతంలో కార్యాలయానికి ఇచ్చారన్నారు. సోమవారం తమ కార్యాలయ స్థలాన్ని గిరిజనేతరులు బుడ్డిగా కొండమ్మకు అధికారులు ఇవ్వడం సరికాదన్నారు. ప్రభుత్వ స్థలానికి కాపాడవలసిన అధికారులే గిరిజనేతరులకు రహదారి కోసం స్థలం కేటాయించడం సరికాదన్నారు.

పింఛన్లపై రాజకీయ రగడ

- అధికార, ప్రతిపక్ష పార్టీల నేతలు ఒకరికొకరు విమర్శలు

ప్రజాశక్తి -కోటవురట్ల: సామాజిక పింఛన్ల పంపిణీపై మండలంలో రాజకీయ రంగు అంటుకుంది. సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి వాలంటీర్లను విధుల నుంచి తొలగించడంతో ప్రతినెల పంపిణీ చేయాల్సిన పింఛన్ల బాధ్యతను సచివాలయాలకు అప్పజెప్పారు. దీంతో వృద్ధులు, వికలాంగుల పించను దారులంతా సచివాలయాలకు వెళ్లి మూడవ తేదీ నుంచి పింఛన్లు తీసుకోవాల్సి ఉంది. ఈ నేపథ్యంలో గ్రామాలలో పింఛన్దారులు సహా రాజకీయ నాయకులు పలు విధాలుగా చర్చించుకుంటున్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకులు, అధికార పార్టీ నాయకులు ఒకరిపై ఒకరు దుష్ప్రచారం చేసుకుంటున్నారు. పింఛన్ల పంపిణీ ప్రతిపక్ష పార్టీ కారణంగానే ఆటంకం ఏర్పడిందని అధికార పార్టీ నాయకులు అంటూ ఉండగా, ప్రతిపక్ష పార్టీ నాయకులు వాదన వేరేలా ఉంది. కేంద్ర ఎన్నికల కమిషన్ వాలంటీర్లను విధుల నుంచి దూరంగా ఉండాలని చెప్పినంత మాత్రాన టిడిపి అడ్డుపడుతుందని దుష్ప్రచారం చేయడం తగదని వారు చెపుతున్నారు. సచివాలయ వ్యవస్థ ఉద్యోగులతో పంపిణీ చేసే అవకాశం ఉన్నా అధికారులు మీనమేషాలు లెక్కిస్తున్నారని, కేవలం కావాలని ఇది బురద జల్లేందుకే వైసిపి చేస్తున్న కుట్ర అని ప్రతిపక్ష పార్టీ నాయకులు విమర్శిస్తున్నారు.

మండల వ్యాప్తంగా సామాజిక పింఛన్లు తీసుకుంటున్న వారి వివరాలు వృద్ధులు 5272, వికలాంగులు 1079, వితంతువులు 2,185, చేనేత 181, అభయహస్తం 66, గీత కార్మికులు 40, ఒంటరి మహిళలు 220, వివిధ కలావృత్తులు 125, డప్పు కార్మికులు 78 మొత్తం 92 47 మంది ఉన్నారు. వీరికి ప్రతినెలా రూ.2,75 ,76,000 నగదు చెల్లిస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ సామాజిక భద్రత పింఛన్ పంపిణీ పట్ల అధికారులు సరైన నిర్ణయం తీసుకొని పింఛన్‌దారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని పలువురు కోరుకుంటున్నారు.

చంద్రబాబుపై ఆరోపణలు తగదు

కొత్తకోట్పింఛన్ల పంపిణిలో తమ నాయకుడిపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని, మంగళవారం నుంచి పింఛన్లు పంపిణీ చేయకపోతే ప్రభుత్వ కార్యాలయాలు వద్ద ధర్నా చేస్తామని చోడవరం టిడిపి ఎంఎల్‌ఎ అభ్యర్థి కెఎస్ ఎన్ ఎస్ రాజు హెచ్చరించారు. మాజీ సీఎం చంద్రబాబు నాయుడు పిర్యాదుతో పింఛన్ల పంపిణీ నిలిచి పోయిందని అధికారపార్టీ నేతలు తప్పుడు ప్రచారం చేయడంపై రాజు ఆగ్రహం వ్యక్తం చేసారు. కొత్తకోటలో టీడీపీ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు కోట నీలవేణి ఇంటి వద్ద సోమవారం సాయంత్రం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వివిద అభివృద్ధి పనులకు సంబంధించి జగన్ బంధువులైన కాంట్రాక్టర్లకు అడ్వాన్స్ బిల్లులు చెల్లించడంతోనే ఖజానా ఖాళీ అయిందని విమర్శించారు.ఈ కార్యక్రమంలో మండల టీడీపీ నాయకులు కొండనాయుడు పాల్గొన్నారు.



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఎంపిడిఒకు వినతి

బుచ్చయ్యపేట:బుచ్చయ్యపేట మండలంలో పింఛన్లు పంపిణీపై వైసీపీ నాయకులు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు తెలిపారు. పింఛన్ దారలుకు వెంటనే పింఛన్ పంపిణి చేయాలని ఎంపీడీఓకు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమం టీడీపీ మండల అధ్యక్షులు గోకివాడ కోటేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షులు డిఎస్ నాయుడు, మాజీ జడ్పీటీసీ వియ్యపు అప్పారావు, సీనియర్ టీడీపి నాయకులు దొంకిన అప్పలనాయుడు, జనసేన మండల ఉపాధ్యక్షుడు తుమ్మపాల రమేష్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

వాలంటీర్లపై బాబుకు కక్ష

వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు

ప్రజాశక్తి -భీమునిపట్నం : వాలంటీర్లపై తొలి నుంచీ టిడిపి అధినేత చంద్రబాబు కక్ష పెంచుకున్నారని, స్థానిక వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆక్షేపించారు.సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడుతూ, వాలంటీర్ల వ్యవస్థను నిర్వీర్యం చేయాలన్న చంద్రబాబు కుట్రలు ఎన్నికల కమిషన్ ప్రకటనతో బహిర్గతమయ్యాయన్నారు. రాజకీయ దురుద్దేశ్యంతో చంద్రబాబు, పవన్‌కల్యాణ్, నిమ్మగడ్డ రమేష్ కుమార్ ఫిర్యాదుతో వాలంటీర్లతో పింఛన్ల పంపిణీపై ఎన్నికల సంఘం ఆంక్షలు విధించిందన్నారు. ఇక భీమిలి ఎమ్మెల్యేగా, మంత్రిగా టిడిపి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు నియోజకవర్గంలో ఏం అభివృద్ధి చేశారో చెప్పాకే ఓట్లు అడగాలని సవాల్ విసిరారు. తమపార్టీ కార్యకర్తలు, నేతలను బెదిరిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. ఉత్తర నియోజకవర్గ ప్రజలు ఛీత్కరిస్తే ఇక్కడకు వచ్చారని, ఇక్కడా అదే జరుగుతుందని జోస్యం చెప్పారు.

తగరపువలస : జివిఎంసి ఒకటోవార్డు రాజవీధి, గాంధీబొమ్మ, పాత లోకల్ ఆఫీస్ వీధి, తదితర ప్రాంతాల్లో సోమవారం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.విశాఖ ఎంపీగా బొత్స ఝాన్సీలక్ష్మిని, ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని కోరుతూ ముద్రించిన కరపత్రాలను పంచిపెట్టారు. కార్యక్రమంలో జివిఎంసి కో ఆప్షన్ సభ్యులు కొప్పల ప్రభావతి, పిఎసిఎస్ అధ్యక్షులు అక్కరమాని రామునాయుడు, మాజీ కౌన్సిలర్లు కొప్పల రమేష్, జగుపిల్ల ప్రసాద్, కొప్పల కృష్ణ పాల్గొన్నారు



మాట్లాడుతున్న ముత్తంశెట్టి

గంటా వస్తే పోటీ చేయనన్నది గాలికబురే

పద్మనాభం: గంటా వస్తే తాను ఎన్నికల్లో పోటీ చేయననేది కేవలం గాలి కబురు మాత్రమేనని, తనను రాజకీయాలకు పరిచయం చేసి, భవిష్యత్తును నిలబెట్టిన భీమిలి నియోజకవర్గాన్ని ఎపుడూ వదులుకోనని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు.. పోటీ అభ్యర్థుల పనితనాన్ని గుర్తించి ప్రజలు ఓటు వేస్తారని, తాను వచ్చే ఎన్నికల్లో గంటాపై మంచి మెజార్టీతో విజయం సాధిస్తానని దీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పసుపులేటి బాలరాజు, కోలా గురువులు, జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ గిరిబాబు, ఎంపిపి రాంబాబు, వైసిపి మండల అధ్యక్షులు లక్ష్మణరావు బంగారప్పుడు జవికె. వర్మ పాల్గొన్నారు.

52వ వార్డులో జియ్యాని శ్రీధర్ విస్తృత ప్రచారం

వేపగుంట : విశాఖ పశ్చిమ నియోజకవర్గం 52వ వార్డులో వైసిపి ఎమ్మెల్యే ఆడారి ఆనందకుమార్, ఎంపీ బొత్స ఝాన్సీలక్ష్మి విజయాన్ని కోరుతూ నగర డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. నియోజకవర్గ వైసిపి సమన్వయకర్తగా బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ఆనందకుమార్ తన సొంత నిధులతో నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులు చేపట్టారని, ఎందరికో పింఛన్లు ఇచ్చారన్నారు. అటువంటి వ్యక్తి అధికారంలోకి వస్తే ప్రజలకు మరింతగాసేవలు అందిస్తారన్నారు. ప్రచారంలో మార్కెట్ కమిటి ఛైర్మన్ బి.యస్.కృష్ణ, మారుతీ, శ్రీదేవి వర్మ, పాల్గొన్నారు.

17వ వార్డులో ఎంవివి పాదయాత్ర

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ: వైసిపి గెలుపే లక్ష్యంగా నాయకులు పని చేయాలని విశాఖ తూర్పు నియోజకవర్గం ఆ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ కోరారు. సోమవారం స్థానిక జీవీఎంసీ 17వ వార్డు ఎంపీపీ కాలనీ సెక్టార్-1 వెంకోజీపాలెం లో నిర్వహించిన ఎన్నికల ప్రచారం వార్డు కార్పొరేటర్ గేదెల లావణ్య నాగరాజు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంవివి మాట్లాడుతూ. పేదలకు మరింతగా మంచి జరగాలంటే జగనన్నతోనే సాధ్యమన్నారు. మాటకు కట్టుబడి నిబద్ధతతో ఆయన పని చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు, పార్టీ శ్రేణులు, అభిమానులు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు, ఛైర్మన్లు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిక

విశాఖ తూర్పు నియోజకవర్గం స్థానిక జీవీఎంసీ 19వ వార్డ్ జాలరిపేట, పెద్ద జాలరిపేట ప్రాంతాల నుండి పలువురు యువనాయకులు, మత్స్యకారులు, మహిళలు సుమారు 150 మంది లాసన్సబే కాలనీలోని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంవివి సత్యనారాయణ క్యాంపు కార్యాలయంలో చేరారు. వైసిపి నాయకులు గంపల వెంకట రామచంద్రరావు సమక్షంలో చేరారు. వీరికి ఎంవివి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంవివి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి చూసి పలువురు పార్టీలోకి రావడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలపురం పరిశీలకులు గన్నమనేని వెంకటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.



ప్రచారం చేస్తున్న ఎంవివి సత్యనారాయణ



నినాదాలు చేస్తున్న స్థానికులు

రోడ్డును మూసేయొద్దని ఆందోళన

ప్రజాశక్తి -భీమునిపట్నం :మండలంలోని తాళ్లవలస పంచాయితీ, మన్యాలపేటలో దొరతోట మీదుగా భీమిలి వెళ్లే రహదారికి ఆనుకుని ఉన్న రోడ్డును మూసేసే ప్రయత్నాన్ని విరమించుకోవాలని పలువురు స్థానికులు సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా తాళ్ల వలస ఎంపిటిసి కోరాడ రమణ మాట్లాడుతూ, కొండలపై సహజసిద్ధంగా దొరికే ఆకులు, అలమలు తినేందుకు, అలాగే చెరువులో నీరు తాగేందుకు ఈ మార్గంలో పశువులు, మేకలు, గొర్రెలను పెంపకందారులు మేతకు తీసుకెళ్తుంటారని, అయితే సంబంధిత రోడ్డు సైతం తన డి పట్టా భూమిలో కలిపి ఉన్నందున స్థలం చుట్టూరా ఫెన్సింగ్ వేస్తామని భూయజమాని చెప్పడం అన్యాయమన్నారు. దీనిపై భూయజమాని పునరాలోచించాలని కోరారు. కార్యక్రమంలో స్థానికులు గొలగాని రాము, సూరిబాబు, కె.చిన్న, చిన రమణ, కె రామకృష్ణ పాల్గొన్నారు.